నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | సెప్టెంబర్ 03 2023 | www.navatelangana.com

లకుడారం ఉపసర్పంచ్‌పై అనర్హత వేటు

వార్డు సభ్యునిగా బాలేష్ ప్రమాణస్వీకారం
నవతెలంగాణ కొండపాక



కుకునూరుపల్లి మండలం లకుడారం ఉపసర్పంచ్‌పై అనర్హత వేటు పడింది. ఎన్నికల సమయంలో లకుడారం వార్డు సభ్యుడిగా పోటీ చేసిన బి.వెంకటి తనకు ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ తప్పుడు ధ్రువపత్రాలు సమర్పించి పోటీలో నిల్చొని గెలుపొందారు. ఈ విషయాన్ని అతనిపై పోటీ చేసిన ప్రత్యర్థి కుమ్మరి బాలేష్ సిద్దిపేట కోర్టును ఆశ్రయించారు. అక్కడ ఆరోపణ రుజువయింది. అయినప్పటికీ వెంకటి మళ్లీ హైకోర్టులో కేసు వేశారు. హైకోర్టు సైతం బాలేష్ పక్షాననే తీర్పు ఇచ్చింది. దాంతో హైకోర్టు తీర్పు ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడంతో శనివారం లకుడారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బాలేష్‌ను వార్డు సభ్యునిగా నియమిస్తూ ధ్రువపత్రాన్ని ఎంపీడీవో రామ్ రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందూరి కనకవ్వ ఐలయ్య తదితరులున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నవతెలంగాన-తొగుట



18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించాలని దుబ్బాక నియోజకవర్గ ఎన్నికల అధికారి గరిమా అగర్వాల్ బీఎల్‌ఓలను ఆదేశించారు. శనివారం మండలం లోని లింగాపూర్, గణపూర్ గ్రామాలలో తాగునీరు, టాయిలెట్, పోలింగ్ బూతులను క్షేత్ర స్థాయి పరిశీలన చేసి ఓటరు జాబితాపై బీఎల్‌ఓ లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులను పాటిస్తూ బిఎల్‌ఓలు ఓటరు జాబితాలో 18 ఏండ్లు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు కల్పించేందుకు ఓటరు జాబితాలో నమోదు చేయాలని సూచించారు. పారదర్శకంగా ఓటరు లిస్టులో మార్పులు ఓటు హక్కు కల్పించాలన్నారు.ఎన్నికల భూతులపై అధికారులకు నియమ నిబంధనలు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం,ఎంపీడీవో శ్రీధర్,డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్ జహీర్, ఆర్ఐ అశోక్ రాజు,పీఆర్ ఏఈ రామ కృష్ణ రెడ్డి, ఏపీఓ కిషన్, బిఎల్‌ఓలు తదితరులు ఉన్నారు.

ఓటు ఆయుధం

నవ తెలంగాణ మిరు దొడ్డి



ఓటు ఆయుధం లాంటిదని జయింట్ కలెక్టర్ గరిమా అగర్వాల్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండలం అల్వాల గ్రామంలో ఓటర్ నమోదు కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. అనంతరం వైస్ ఎంపీపీ పోలీసు రాజులు ఎంపీడీవో రాజిరెడ్డి తాసిల్దార్ గోవర్ధనలు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటు నమోదు కార్యక్రమాన్ని చేపట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు ఈ అవకాశాన్ని యువకులు సత్యం చేసుకోవాలని తెలిపారు. రెవెన్యూ అధికారులు బిఎల్వోలు తప్పనిసరిగా గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు నమోదు కార్యక్రమం చేపట్టేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కిష్టయ్య, ఎంపిడిఓ రాజి రెడ్డి, గోవర్ధన్, వీఈఓ రవీందర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన చైర్మన్

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 3వ వార్డులో మున్సిపల్ ఆఫీసులో పనిచేసే పాషా వాళ్ళ అమ్మ స్వర్గస్తులైనారు.శనివారం విషయం తెలుసుకున్న మున్సిపల్ చైర్మన్ ఎన్. సిరాజమౌళి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారికి మనో ధైర్యాన్ని కల్పించారు. వారి వెంట కౌన్సిలర్స్ పంబాల అర్చన శివ కుమార్, బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కన్నాయదవ్, షరీఫ్, తదితరులు ఉన్నారు.

నేడు చేర్యాలకు ఎమ్మెల్సీ రాక

నవతెలంగాణ-చేర్యాల

స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం చేర్యాల పట్టణ కేంద్రానికి రానున్నట్లు చేర్యాల మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మంగోలు చంటి తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలో చంటి మాట్లాడుతూ జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన ఓ పత్రిక విలేకరి కూతురు వివాహం చేర్యాల పట్టణ కేంద్రంలోని శివ ప్రసన్న ఫంక్షన్ హాలో జరుగనుండగా ఆ వివాహానికి ఎమ్మెల్సీ హాజరుకానున్నట్లు తెలిపారు.

బాధిత కుటుంబాలకు అండగా వైస్ ఎంపీపీ

నవతెలంగాణ-తొగుట



వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలకు వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మండలంలోని కాన్గల్ గ్రామంలో ఇటీవల ప్రమాదవశత్తు మరణించిన కుర్మ, కర్రోల్ల ఎల్లవ్వ కుటుంబానికి బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సహకారంతో 50 కేజీల బియ్యం శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్నారని అన్నారు.గ్రామంలో గతంలో వివిధ కుటుంబాలను వారికి తోచిన విదంగా సహకారం అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాన్గల్ గ్రామ బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు కుర్మా మురళి, మండల యువజన నాయకులు బొమ్మడ కర్ణాకర్, స్వామి, హరిబాబు పాల్గొన్నారు.

29

హకీంపేట స్పోర్ట్స్ స్కూల్‌కు విద్యార్థి ఎంపిక

-నవతెలంగాణ -సిద్దిపేటరురల్




హైదరాబాద్‌లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ కు జక్కాపూర్ విద్యార్థి లక్ష్మీప్రసన్న నాలుగో తరగతి ఎంపిక అయిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి అన్వర్ తెలిపారు. ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచితంగా శిక్షణ ఇచ్చి తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ ఎంట్రన్స్ లో రాష్ట్ర స్థాయి లో సీటు సాధించడం చాలా సంతోషకరమన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలలో నుండి దాదాపు 1230 బాలబాలికలు 240 సీట్లకు పోటీలు నిర్వహించగా సిద్దిపేట జిల్లా నుండి నలుగురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది అని అందులో జక్కాపూర్ పాఠశాల విద్యార్థికి అడ్మిషన్ రావడం పట్ల గ్రామ సర్పంచ్ దుర్గం పర్శరాములు, ఉప సర్పంచ్ పల్లే కనకంబరం, ఎంపీటీసీ భానుచందర్,మండల రైతు బంధు కోఆర్డినేటర్ మట్టే బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, సత్తయ్య, ఉమాదేవి, రాజేశ్వరి, శిరీష, హైమ, సౌజన్య మరియు ఎర్త్ ఫౌండేషన్ డైరెక్టర్ మంగళాంపల్లి రాజు , కోఆర్డినేటర్ అంజనేయులు పాల్గొన్నారు.

పట్టు వీడని మాణిక్యం

- బీఆర్ఆర్ టికెట్ మార్చాలని పట్టు
- లేదంటే పోటీ చేయడం ఖాయం
- నియోజకవర్గమంతా చుట్టేసిన పట్నం మాణిక్యం
- నేడు కార్యకర్తలు, అభిమానులతో సమావేశం
- తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

బీఆర్ఎస్ టికెట్ కోసం పట్టు వీడని విక్రమార్కుడిలా పట్నం మాణిక్యం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. ఇప్పటికే సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ అభ్యర్థుల్ని ప్రకటించారు. అందులో సంగారెడ్డి అభ్యర్థిగా చింత ప్రభాకర్‌ను ప్రకటించారు. దీంతో సంగారెడ్డిలో ఆశావహులందరూ కాస్త సర్దిమనిగారు. డీసీసీ వైస్ చైర్మన్‌గా ఉన్న పట్నం మాణిక్యం మాత్రం తగ్గేదేలే అంటూ నియోజకవర్గంలో పర్యటిస్తునే ఉన్నారు. టికెట్ విషయంలో పార్టీ అధిష్టానం పునరాలోచన చేయాలని కోరుతున్నారు. లేకుండా తన కంటే బలమైన అభ్యర్థి ఉంటే వారికి టికెట్ ఇవ్వాలని ప్రతిపాదిస్తున్నారు. కుదరని పక్షంలో తాను పోటీ చేయడం ఖాయమంటూ బీఆర్ఎస్ పెద్దలకు తేల్చి చెప్పినట్లు తెలుస్తోంది. అభిమానులు, కార్యకర్తలతో సమాలోచనలు చేసేందుకు ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటన తర్వాత ఆ పార్టీలో అసమ్మతి సెగలు రగులుతునే ఉన్నాయి. ముఖ్యంగా ముగ్గురు ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు టికెట్ల కోసం పట్టుపడుతున్నారు. పటాన్‌చెరుల నీలం మధు అనుచరులు రోజుకో పద్దతిలో నిరసన తెలుపుతున్నారు. అలాగే సంగారెడ్డిలో పట్నం మాణిక్యం, పులిమామిడి రాజు కూడా అదే ముదిరాజ్ సామాజిక వర్గం కోటాలో టికెట్లు ఆశిస్తున్నారు. టికెట్లు ఆశించిన ఆశావాహులతో ఇప్పటికే మంత్రి హరీశ్‌రావు పలు మార్లు మాట్లాడి ఒప్పించే ప్రయత్నం చేశారు. నీలం మధును ప్రగతి భవన్‌కు పిలిచి మాట్లాడారు. అయినా ఆయన అనుచరుల ఆందోళనలు ఆగట్లేదు. ఇక పట్నం మాణిక్యం చింత ప్రభాకర్‌కు సహకరించేది లేదంటూ ప్రకటించారు. టికెట్ వచ్చిన తర్వాత చింత ప్రభాకర్



ఆశావాహులందరి ఇళ్లకు వెళ్లి కలిశారు. మాణిక్యం ఇంటికి కూడా ప్రభాకర్ వెళ్లి కలిసొచ్చారు. అయినా మొత్తబడలేదు. ఏదో రూపంలో తన వ్యతిరేకతను వ్యక్తం చేస్తూ వస్తున్నారు. పార్టీ అధిష్టానం దృష్టికి స్ట్రాంగ్ మెసేజ్ పంపేందుకు ఆదివారం కార్యకర్తలు, అనుచరులు, అభిమానులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి భారీ ఎత్తున కార్యకర్తల్ని సమీకరించాలని ఏర్పాట్లు చేశారు. అదే సమావేశంలో తన వైఖరేంటో ప్రకటించనున్నారు. స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలా..? లేక మరేదైన పార్టీ అభ్యర్థిగా బరిలో దిగాలా..? అనేది కార్యకర్తల అభిప్రాయాలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఏడాది కాలంగా నియోజకవర్గమంతటా పర్యటిస్తూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పట్నం ఫౌండేషన్ పేరిట సేవా కార్యాక్రమాలతో పాటు వివిద కులాలకు సంబంధించిన గుళ్లు, కమ్యూనిటీహాల్స్ నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించారు. పేదలు, విద్యార్థులకు కూడా సాయం చేస్తూ ప్రజల్లో ఉండే ప్రయత్నం చేశారు. పార్టీ పరంగా కూడా ఉమ్మడి మెదక్ జిల్లా డీసీసీ వైస్ చైర్మన్‌గా ఉన్నారు. పార్టీ కార్యక్రమాల్లోనూ ప్రోటోకాల్ మేరకు పర్యటిస్తున్నారు. పసల్వాది సర్పంచ్‌గా తన భార్య, ఉప సర్పంచ్‌గా తన కొడుకు రవితేజ పనిచేస్తున్నారు. టీడీపీలో జిల్లా స్థాయిలో పనిచేసిన మాణిక్యం టీఆర్ఎస్‌లో చేరాక కూడా జిల్లా స్థాయి నాయకుడుగా గుర్తింపు తెచ్చుకున్నారు. ప్రజల్లో ఆదరణ ఉన్నందున తనకు టికెట్ ఇవ్వాలని ఆయన బీఆర్ఎస్ అధిష్టానానికి కోరుతున్నారు. ప్రకటించిన అభ్యర్థుల మార్పు ఏ మేరకు జరుగుతుందో... మాణిక్యంకు అవకాశం వస్తుందో... రాదో... అనేది కొద్దిరోజులయ్యాకే తెలుస్తది.

పేదలకు సొంతింటి కల సాకారం చేసిన సీఎం కేసీఆర్

- రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు, భూగర్భ శాఖల మంత్రి పట్నం మహేందర్ రెడ్డి
- కర్దనూర్‌లో 500 మంది లబ్దిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపు
- స్థానికులకు 10 శాతం కేటాయించేలా చర్యలు
- పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

నవ తెలంగాణ - పటాన్ చెరు

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పేదలకు పొంతింటి కల ముఖ్యమంత్రి కేసీఆర్ నెరవేర్చుతున్నారని రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు, భూగర్భ శాఖల మంత్రి పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం కర్దనూర్‌లో రాష్ట్ర సమాచార పౌర సంబంధాల, గనులు మరియు భూగర్భ శాఖల మంత్రి పట్నం మహేందర్ రెడ్డి రాజేందర్ నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిలతో కలిసి రంగారెడ్డి జిల్లా రాజేందర్ నగర్ నియోజకవర్గానికి చెందిన 500 మంది లబ్దిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద ప్రజల సొంతింటి కలను ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నెరవేర్చరాని తెలిపారు. జిహెచ్‌ఎమ్ సి. పరిధిలో 12 వేల మంది లబ్దిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేశారని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ఒక్కో ఇంటి నిర్మాణానికి 8,60,000/- ఖర్చు అవుతున్నట్లు చెప్పారు. కర్దానూర్ లో 2,160 ఇండ్లను నిర్మించగా మొదటి విడతలో రాజేందర్ నగర్ నియోజకవర్గమునకు 500 మంది లబ్దిదారులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి కోరినట్లు స్థానిక ప్రజలకు 10 శాతం 54 ఇండ్లను కేటాయిస్తామని తెలిపారు. అభివృద్దిపరంగా జి.హెచ్.ఎమ్.సి. పరిధిలో మంత్రి కేటీఆర్ ఫ్లై ఓవర్లు, బ్రిడ్జ్ లు, రోడ్లను సుందరంగా తీర్చిదిద్ది అభివృద్దిని చేశారన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు, బి.సి.బంధు, మైనార్టీలకు ఆర్థిక సహాయం, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్, రైతు బంధు, రైతు భీమా, వంటి సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలను ఆదుకుంటున్నారని తెలిపారు. ఇక్కడ అందజేసిన ఇండ్లు ఒక్కో ఇంటికి 60 నుండి 70 లక్షల వరకు ఉంటుందన్నారు. ఎవరు కూడా ఇండ్లను అమ్ముకోవద్దని, ఎవరికి కేటాయించిన ఇండ్లలో వారే ఉండాలని సూచించారు. అనంతరం ఇండ్ల పట్టాలను లబ్దిదారులకు మంత్రి అందజేశారు.

స్థానికులకు 10 శాతం ఇండ్లు

నిరుపేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారని, ఆయా గ్రామాల్లో నిర్మించిన ఇళ్లల్లో స్థానికులకు సైతం 10 శాతం కేటాయించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సొంతింటి కలను సాకారం చేయాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ డబుల్ బెడ్ రూం ఇళ్ల పథకాన్ని ప్రారంభించారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో అర్హులైన లబ్దిదారులకు మాత్రమే ఇళ్లను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇళ్ల పంపిణీ ప్రక్రియ నిరంతరం సాగుతూనే ఉంటుందని తెలిపారు.జిహెచ్ఎంసి పరిధిలోని పటాన్ చెరు నియోజకవర్గంలో నిర్మించిన ఇళ్లలో స్థానికులకు 10 శాతం ఇచ్చేందుకు ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఇందులో భాగంగా భారతి నగర్, పటాన్ చెరు, రామచంద్రాపురం డివిజన్ల పరిధిలో 4132 మంది లబ్దిదారులను ఎంపిక చేయడం జరిగిందని గుర్తు చేశారు. కర్దనూరు, పోచారం, కిష్టారెడ్డి పేట, కొల్లూరు, ఉస్మాన్ నగర్, అమీన్పూర్ పరిధిలో నిర్మించిన ఇళ్లలో స్థానికులకు సైతం అతి త్వరలో ఇల్లు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో ఎలాంటి అపోహలకు తావు లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, జిహెచ్ఎంసి అడిషనల్ కమిషనర్ స్నేహ, జిల్లా అడిషనల్ కలెక్టర్ మాధురి,, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జడ్పిటిసిలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ లు యాదగిరి యాదవ్, శ్రీశైలం యాదవ్, దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ వడ్డే కుమార్ వివిధ శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, లబ్దిదారులు, పాల్గొన్నారు.



నిత్యావసర ధరల పెంపుపై మండలాల్లో నిరసన

- గ్యాస్ సిలిండర్ పై రూ.200 తగ్గింపు ఎన్నికల స్టంటే
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు

నవతెలంగాణ-సంగారెడ్డి



కేంద్ర, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ఈనెల 1నుంచి 7 వరకు చేపట్టనున్న నిరసనల్లో భాగంగా నిత్యావసర ధరలను పెంపును నిరసనిస్తూ.. రేపు, ఎల్లుండి(ఈనెల 3,4 తేదీల్లో) మండల కేంద్రాల్లో నిరసనలు చేపట్టాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు పిలుపునిచ్చారు. ఈ మేరకు సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శనివారం కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద ప్రజల నడ్డి విరుస్తున్నదన్నారు. మోడీ పాలన పేదల సంక్షేమాన్ని మరిచి.. పెట్టుబడిదారి వర్గాలకు మేలు చేకూరుస్తున్నదని విమర్శించారు. దేశంలో ఉద్యోగాలేక నిరుద్యోగులు ఎదురుచూపులు తప్పడం లేదన్నారు. ఉపాధి పనికి కేటాయింపులు కుదించడంతో కూలీల బతుకులు ఆగమాయ్యాయన్నారు. కుల, మత ఘర్షణలు తాండవిస్తున్నాయన్నారు. సమస్యలను పరిష్కరించడంలో బీజేపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామిక హక్కులను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కేంద్ర ప్రభుత్వాన్ని వ్యతిరేకించాలన్నారు. సిలిండర్ పై రూ.200 తగ్గింపు చేయడం కేవలం ఎన్నికల స్టంటేనన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ రెండ్రోజుల పాటు అన్ని మండల కేంద్రాల్లో చేపట్టనున్న నిరసనల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే.రాజయ్య, జి.సాయిలు, కృష్ణ పాల్గొన్నారు.

అవినీతితో రాష్ట్రాన్ని అప్పలపాలు చేసిన కేసీఆర్

నవ తెలంగాణ - సిద్దిపేట



అవినీతితో రాష్ట్రాన్ని అప్పలపాలు చేసిన కేసీఆర్‌ను గద్దె దించాలని టీఎఎస్ జేఏసీ చైర్మన్ రాములునాయక్ అన్నారు. తెలంగాణ ఉద్యమం మాదిరిగా కేసీఆర్‌ను గద్దె దించడానికి ప్రజలు మరో పోరాటం చేయాల్సి వస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ ఆనాడే చెప్పారని గుర్తు చేశారు. శనివారం పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ అమర వీరుల ఆశయాల సాధన జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక తెలంగాణ సాధనే లక్ష్యంగా మలిదశ పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. టీఎఎస్ వైస్ చైర్మన్ సూర్య ప్రకాష్, ప్రతినిధులు మురళిధర్ దేశ్ పాండే, రాంరెడ్డి, రాంగోపాల్ రెడ్డి, మీసం నాగరాజు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్



విద్యార్థులు పోలీస్ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గజ్వేల్ ఏసీపీ ఎం. రమేష్ అన్నారు. శనివారం గజ్వేల్ ఎడ్యుకేషనల్ లవ్ లో విద్యార్థులకు సమాజం, చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ రమేష్ మాట్లాడుతూ గజ్వేల్ ఎడ్యుకేషన్ హబ్ కేజీబీవీ స్కూల్, జూనియర్ కాలేజ్ బాలికలకు పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత ఆదేశానుసారం బాలికల మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి వివరించామన్నారు. సైబర్ నేరాల, గుడ్ టచ్ బాడ్ టచ్, తదితర అంశాల గురించి అవగాహన కల్పించామని పేర్కొన్నారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలన్నాడు. సిద్దిపేట షిటీమ్ వాట్సప్ నెంబర్ 8712667434 స్నేహిత మహిళా సపోర్ట్ సెంటర్ 9494639498, మహిళా పోలీస్ స్టేషన్ సిద్దిపేట 8712667435 నెంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించాలన్నారు. ఎస్ఓ అనురాధ, ఇంచార్జ్ ప్రిన్సిపల్ లలిత, ఎస్ఐ పర్శరాములు, శ్రీరాములు, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళు శ్యామల, లావణ్య, కానిస్టేబుళ్లు మహేష్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

బీసీ కూలలు ఐక్యంగా ముందుకు సాగాలి

నవతెలంగాణ-మర్కుక్



బీసీల ఐక్యతతోనే చట్ట సభలలో సమాన అవకాశాలు సాధ్యమని, అన్ని రంగాల్లో బీసీలకు రిజర్వేషన్ అవకాశం కల్పించాలని బీసీ కూలల ఐక్య వేదిక గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్ గాడిపల్లి భాస్కర్, కోన్వీనర్ మాజీ జెడ్పిటిసి సింగం సత్తయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కామల్ల అయిలయ్య అన్నారు. శనివారం మర్కుక్ మండలంలోని అంగడికిష్టాపూర్‌లో బీసీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మర్కుక్ మండల బిసి ఐక్య వేదిక కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బీసీ సంఘాల నాయకులు గుంటుక శ్రీనివాస్ ముదిరాజ్,రాంచంద్ర చారి,మర్కుక్ మండల వివిధ గ్రామాల సర్పంచులు దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఉపరి అరుణ నర్సింలు, అప్పాల స్వరూప మల్లేశం, గాజే నర్సింలు,మాజీ సర్పంచ్ వైకుంఠం, ఉపసర్పంచులు గుర్రాల స్వామి,మల్లేశం,కావ్య దర్గయ్య,పీఏసీఏస్ డైరెక్టర్ దుబ్బాక యాదగిరి, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి కనకయ్య, ములుగు డివిజన్ ఆత్మ కమిటి డైరెక్టర్ జంపల్లి శ్రీనివాస్ యాదవ్,నాయకులు ఎగొండస్వామి, రాముగౌడ్, సుదర్శన్ గౌడ్, బాబుగౌడ్, నాగేష్ గౌడ్, ఎల్లం, గడీల రాంచంద్రం తదితరులున్నారు.

తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్‌కు ఆధ్యా స్కూల్ విద్యార్థుల ఎంపిక

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



పట్టుదల ఉంటే ఏదైన సాధించవచ్చని ఆద్య పాఠశాల చైర్ పర్సన్ మాధవిలత రెడ్డి అన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ కు ఎంపికైన ఇద్దరు విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ అమీర్‌తో కలిసి సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ మాధవీలతా రెడ్డి మాట్లాడుతూ ఆగస్ట్ నెలలో తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాల ద్వారా ప్రవేశ పరిక్షలు నిర్వహించి శనివారం విడుదల చేసిన ఫలితాల్లో ఆద్య పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఎంపికైనట్లు తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల నుంచి 4వ , 5వ తరగతికి విద్యార్థిని, విద్యార్థులకు అడ్మిషన్లకు సంబంధించి 240 సీట్లు గాను సుమారు 1200 మంది విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించగా తమ పాఠశాల నుండి 4 క్లాస్సు దువుతున్న లోకేష్ రెడ్డి, 5 క్లాస్ దువుతున్న వినయ్ హకీం పెట్ లోని తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకు ఎంపికైనట్టు తెలిపారు.భవిష్యత్ లో వారు ఉత్తమ క్రీడాకారులుగా ప్రతిభ చూపాలని రాష్ట్రంతో పాటు దేశాన్ని గర్వపడేలా చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులను తీర్చి దిద్దిన పి ఈ టి ప్రభాకర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఈటి ప్రభాకర్ , పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం

నవతెలంగాణ-మద్దూరు



చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతం అయినట్లు చేర్యాల డివిజన్ జేఏసీ నాయకులు ఆలేటి యాదగిరి, చెట్కూరి కమలాకర్ యాదవ్, మద్దూరు మండల వైస్ చైర్మన్ రామడుగు బాలరాజు, దూల్మిట్ట జేఏసీ నాయకులు గద్దల మహేందర్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేర్యాలను మద్దూరు, చేర్యాల, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాలతో కలిపి రెవెన్యూ డివిజన్ గా చేయాలని కోరుతూ చేర్యాల జేఏసీ పిలుపు మేరకు విద్యాసంస్థల బందును విజయవంతం చేసినట్లు వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ప్రాంత ప్రజల అస్తిత్వాన్ని దృష్టిలో పెట్టుకొని వెంటనే చేర్యాలను రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బండి చంద్రయ్య, కో కన్వీనర్ సుందరగిరి భాస్కర్ ,నాయకులు గోనపల్లి రమేష్ , సాగర్ గౌడ్,రాజు, అనిల్, మహిపాల్, జేఏసీ నాయకులు కామెడీ జీవన్ రెడ్డి, ఇట్టబోయిన కనక చంద్రం, ఎండి సిద్ధికి జిలాని, ఎండి పసియోద్దీన్, బూరుగు శంకర్, బండి బాలయ్య, నారదాసు కనకయ్య ,మల్లి గారి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

వికలాంగుల బంధు పథకం ప్రవేశ పెట్టాలి

- సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ఐదు శాతం కేటాయించాలి
- ఎన్పీఆర్డీ రాష్ట్ర కార్యదర్శి ఎం.అడివయ్య

నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల సంక్షేమం, సాధికారత కోసం వికలాంగుల బంధు పథకం ప్రవేశపెట్టాలని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక(ఎన్పీఆర్డీ) రాష్ట్ర కార్యదర్శి ఏం.అడివయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆత్మ గౌరవ హక్కుల సాధన కోసం వికలాంగులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఎన్పీఆర్డీ సంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల చట్టాలు సంక్షేమ పథకాలపై కేవల్ కిషన్ భవన్‌లో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడివయ్య మాట్లాడుతూ తెలంగాణలో 43.04 లక్షల మంది వికలాంగులు ఉన్నారని.. రాష్ట్ర జనాభాలో వారి శాతం 12.2 అన్నారు. అయితే వారి సంక్షేమం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఎందుకు పట్టడం లేదని ప్రశ్నించారు. వికలాంగులకు విద్యా, ఉపాధి దక్కడం లేదన్నారు. వికలాంగులలో ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీయడానికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వికలాంగుల జనాభాకు అనుగుణంగా విద్యా సంస్థలు ఏర్పాటు చేయాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి ఉపాధి లేక నిరుద్యోగులుగా ఉంటున్నారని అన్నారు. విద్యా ఉపాధి కల్పన కోసం ప్రత్యేక పాలసీనీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. దేశలో 50 లక్షల మంది ఆటిజం కలిగిన వారు ఉన్నారని.. తెలంగాణ రాష్ట్రంలో ఆటిజం సమస్య కలిగిన పిల్లలు 5 లక్షల మంది ఉన్నార్నన్నారు. వారందరికీ ప్రభుత్వమే ఉచితంగా థెరపీ అందించే ఒదుకు థెరపీ కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. దేశంలో 15నుండి 20 శాతం మంది వినికిడి సమస్యతో బాధపడుతున్నరని, 2050 నాటికి ప్రతి నలుగురిలో ఒక్కరికి వినికిడి లోపం వస్తుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందన్నారు. రాష్ట్రంలో 12.4శాతం మంది వికలాంగులు వైద్య పరమైన పునరావాస సేవలు, 8 శాతం మాత్రమే సహాయ పరికరాలు, 15శాతం మంది ఆరోగ్య సేవలు, 10.5శాతం మంది సంక్షేమ సేవలు పొందుతున్నారన్నారు. 51 శాతం మంది పాఠశాలలకు వెళ్తే 5 శాతం మంది పిల్లలకు మాత్రమే ప్రత్యేక విద్యా అందుతున్నదన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాక్సెస్బుల్ ఇండియా క్యాంపెయిన్ ద్వారా 2018 నాటికి ప్రధాన పట్టణాల్లో 50 శాతం కార్యాలయాలు వికలాంగులకు అందుబాటులోకి తేవడానికి 1182 స్థలాలను గుర్తిస్తే నేటికీ 482 మాత్రమే అందుబాటులోకి వచ్చాయన్నారు. మానసిక వికలాంగుల సంరక్షణ కోసం ప్రవేశ పెట్టిన మెంటల్ హెల్త్ కేర్ ఆక్ట్ను పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగుల సహాయకులకు ప్రత్యేక అలవెన్స్ ఇవ్వాలనే 2016 ఆర్‌పిడి చట్టం సెక్షన్ 24ను ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. సంక్షేమ పథకాలలో 25 శాతం అదనంగా ఇవ్వాలనీ చట్టంలో ఉందని దాన్ని వెంటనే అమలు చేసి ప్రభుత్వ పథకాలకు వర్తింప చేయాలని కోరారు. 40 శాతం వైకల్యం కలిగిన వికలాంగులకు యూనిక్ డిసెబుల్డ్ గుర్తింపు కార్డ్ మంజూరు చేయాలని అన్నారు. ఎన్పీఆర్డీ జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ మాణిక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 2,68,14,994 మంది వికలాంగులు ఉంటే 1,74,25,905 మందికే వైకల్య ధవీకరణ పత్రాలు జారీ చేసిందన్నారు. వారిలో 97 లక్షల మందికి యుడిఐడి కార్డులు జారీ చేశారన్నారు. 2013 ఆహార భద్రత చట్టం ప్రకారం వికలాంగులకు అంత్యోదయ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేయడం వలన వికలాంగులు రిజర్వేన్స్ కోల్పోయే ప్రమాదం ఏర్పడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేయాలనీ డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవులలో రిజర్వేషన్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోపాల్, కార్యదర్శి ఎం. బస్వరాజు, జిల్లా నాయకులు ఇస్మాయిల్, తల్లా మల్లేశం, మన్నె పోచయ్య, నాగయ్య, నర్సింలు, శోభ, శోభ రాని, గాఫెర్, ఆశ్వక్, రామచందర్, కిష్టయ్య, బాలయ్య, బాబు నాయక్, రాజశేఖర్, సాగర్ పాల్గొన్నారు.



సీఐటీయూను గెలిపించండి

- చుక్క గుర్తుకు ఓటెయ్యండి...
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు

నవతెలంగాణ జహీరాబాద్



మహీంద్రా ట్రాక్టర్స్‌లో కార్మికుల ఉద్యోగ భద్రత కోసం సీఐటీయూకు ఓటేయాలని మహీంద్రా ట్రాక్టర్స్ యూనియన్, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు పిలుపునిచ్చారు. శనివారం పట్టణంలోని ఓ కల్యాణ మండపంలో జరిగిన మహేంద్ర అండ్ మహేంద్ర ట్రాక్టర్స్ యూనియన్ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల సంక్షేమం, మెరుగైన సౌకర్యాలు సాధించేందుకు తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్మికులు చేయాల్సింది కేవలం తనకు ఒక ఓటు వేయడమేనని, రాబోయే ఎన్నికల సందర్భంగా ప్రతి కార్యకర్త చురుకుగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. మహేంద్ర మహేంద్ర ప్రధాన ప్లాంట్‌లో కార్మికులు తరచూ సీఐటీయూను గెలిపించడంతో ఎన్ని ప్రయోజనాలు పొందుతున్నారని గుర్తు చేశారు. అధికారంలో ఉన్న టిఆర్ఎస్కెవి నాయకులు అగ్రిమెంట్ను పూర్తిగా కార్మికులకు వ్యతిరేకంగా చేసి కార్మికులను ముంచారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో సీఐటీయూను గెలిపించేందుకు చుక్క గుర్తుకు ఓటు వేస్తే మెరుగైన సౌకర్యాలు అనేక రకాల హక్కులు సాధించేందుకు కృషి చేస్తానన్నారు. ఉద్యోగ భద్రతకు తనవంతు కృషి చేస్తానన్నారు. సమావేశంలో టి ఆర్ ఎస్ కే వి, బి ఆర్ టి యు యూనియన్ల నుండి కార్యకర్తలు సీఐటీయూలో చేరారు. వారికి సీఐటీయూ కండువా వేసి సి ఆర్ ఆహ్వానించారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బీరం మల్లేశం, మహీంద్రా యూనియన్ జనరల్ సెక్రెటరీ రాజిరెడ్డి, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మహిపాల్, యూనియన్ ప్రధాన కార్యదర్శి గణేష్ నాయకులు వంశీ బాబు పాల్గొన్నారు.

దేవన్నకు దేవాదాయ శాఖకు సంబంధం ఏమిటి?

- రాష్ట్రంలో మహిళలు, ఉద్యోగ, దేవుళ్లకు భద్రత లేదు
- టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీరెడ్డి
- రెండు కిలోల బంగారం, 100 కిలోల వెండి ఈఓ ఇంట్లో పెట్టు కోవడం ఏమిటి?
- స్థానిక ఎమ్మెల్యే, పాలక మండలి చైర్మన్ బాధ్యత వహించి రాజీనామా చేయాలి
- ఈఓ వ్యవహార శైలిపై నిరసన

నవతెలంగాణ -పాపన్నపేట



నిబంధనలు పాటించని ఏడుపాయల కార్యనిర్వహణ అధికారి వ్యవహార శైలిపై ఆగ్రహం.. నిరసన తెలుపుతూ మెదక్-బొడ్మట్‌పల్లి రహదారిపై టీపీసీసీ అధికార ప్రతినిధి భవానీరెడ్డి, మెదక్ జిల్లా అధ్యక్షుడు తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో శనివారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బీఆర్ఎస్ నాయకుడు సాయిరెడ్డి అడ్డుకొనేందుకు ప్రయత్నం చేయడంతో గొడవ చోటుచేసుకునే అవకాశాలు కనిపించడంతో పోలీసులు చేరుకున్నారు. గొడవకు కారణమైన సాయిరెడ్డిని పక్కకు తప్పించడంతో శాంతించిన శ్రేణులు తిరిగి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే రెండవ అమ్మవారి పుణ్య క్షేత్రమైన ఏడుపాయల వన దుర్గ భవాని మాత క్షేత్రానికి రాష్ట్ర ప్రజలే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ తదితర భక్తులు లక్షదిగా వస్తు ఉంటారని. దీంతో ఆలయం ఏ గ్రేడ్ ఆలయం లోకి వెళ్లింది. కానీ ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యాల కల్పన చేయాల్సిన బాధ్యత ను విస్మరించి. భక్తులు మొక్కుల రూపేణ సమర్పించిన బంగారు, వెండి తో పాటు నగదు ను దోచుకొని,దాచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు.బారసా ప్రభుత్వం లో నిరుద్యోగులకు, మహిళలకు, భద్రత లేదను కంటే చివరకు దేవుళ్ళకు కూడా భద్రత కరువయ్యిందని దేవుళ్ళ సొమ్మును మాయం చేస్తున్న అధికారులకు వత్తాసు పలుకుతూ వారినే నియమించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.317 జీఓ కింద ఏ గ్రేడ్ అధికారిని బదిలీపై ఏడుపాయల కు వస్తే రెండు నెలల పాటు బాధ్యతలు ఇవ్వకుండా కాలయాపన చేసి అర్హత కలిగిన ఇఓ ను తిరిగి పంపించి స్థానిక ఇఓ నే ఇక్కడికి తేవటం వెనుక స్థానిక ఎమ్మెల్యే ప్రోత్ బలం ఉందని. అందుకే ఇఓ ఇష్టారీతిన వ్యవహరించిన ఇఓ పై చర్యలు తీసుకోకపోవడం లేదని ఆరోపించారు.. ప్రతి విషయంలో ఇఓ స్థానిక ఎమ్మెల్యే భర్త దేవేందర్ రెడ్డి పెరుచెప్పడం వెనుక అయనకు దేవాదాయ శాఖ కు సంబంధం ఏమిటని ప్రశ్నించారు. దీంతో వాహనాలు నిలిచి పోవడంతో పాపన్న పేటఎస్ ఐ మహిపాల్ రెడ్డి నిరసన తెలుపుతూ న్న నాయకులతో మాట్లాడి ధర్నా విరమింప జేశారు ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యే పాలక మండలి చైర్మన్ లు నైతిక బాధ్యత వహించి రాజీనామా చేయాలి డిమాండ్ చేశారు. ఆంజనేయులు,మహేందర్ రెడ్డి,గోవింద్ నాయక్,రాజేందర్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,,సతీష్,శ్రీకాంత్ అప్ప, ప్రేమ్, రాజేందర్ రెడ్డి, కలీం ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
ఆదివారం | 03 సెప్టెంబర్ 2023 | www.navatelangana.com

40వ వసంతంలోకి డీడీఎస్ సంస్థ



నవతెలంగాణ-జహీరాబాద్

డీడీఎస్ సంస్థ 40వ వసంతంలోకి అడుగు పెట్టడం ఎంతో ఆనందంగా ఉన్నదని సంఘం మహిళలు చంద్రమ్మ, నర్సమ్మ లతోపాటు బోర్డు సభ్యులు డాక్టర్ రుక్మిణి రావు, ప్రొఫెసర్లు సంజయ్, వినోద్ పావురాల, శాంతా సిన్హా, సలోమిలు అన్నారు. స్థానిక డీడీఎస్ కార్యాలయం పస్తాపూర్‌లో శనివారం ఏర్పాటు చేసిన 40ఏండ్ల ఉత్సవాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మాజీ డైరెక్టర్ పివి సతీష్ గత 30 ఏండ్లుగా మహిళలకు, నిరుపేద గ్రామీణులకు, నిరక్షరాస్యులకు ఎన్నో సేవలు చేశారని గుర్తు చేశారు. వారు లేని లోటు తీర్చలేనిదన్నారు. పలువురు సంఘాన్ని చీల్చేందుకు చేస్తున్న కుట్రలను విరమించుకోవాలన్నారు. సంఘంకు సంబంధించిన ఆస్తులన్నింటినీ బేరీజు వేయడం జరిగింది. ఆ ఆస్తులన్నీ సంఘంలోని నిరుపేద మహిళా సంఘాల కార్యక్రమాలకే వినియోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు నియోజకవర్గంలోని 30 గ్రామాలకు చెందిన 100 మంది మహిళలు పాల్గొన్నారు.

కరెంటు తీగల కింద హరితహారం మొక్కలు..



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రం, ఏ గ్రేడ్ మున్సిపాల్టీగా పేరొందిన సంగారెడ్డి మున్సిపా ల్టీలో హరితహారంలో భాగంగా ఎవెన్యూ ప్లాంటేషన్‌లో పలుచోట్ల ముందుచూపు లేకుండా కరెంటు తీగల కింద మొక్కలు నాటారు. మొక్కల నాటడంలో మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తున్నదని.. నాటిన మొక్కలకు కూడా నీళ్లు పోయట్లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పేరుకే మొక్కలు నాటడం.. ఆపై వాటిని మరిచిపోవడం ఆనవాయితీ అయిందంటూ విమర్శిస్తున్నారు. రోడ్డు పక్కల కరెంటు తీగల కింద మొక్కలు నాటడం.. అవి పెరిగి తీగలను తాకుతుండడంతో తిరిగి నరికి వేయడం పరిపాటి అయిందంటూ ఎద్దేవా చేస్తున్నారు. చెట్ల కోసం కొన్నిచోట్ల తొవ్విన గుంతల అట్లాగే వదిలేస్తున్నారన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.



స్పెషల్ ఓటర్ నమోదు క్యాంపెయిన్

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శని, ఆదివారం స్పెషల్ ఓటర్ నమోదు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ గంగాభవాని తెలిపారు. ఈ రెండ్రోజుల్లో 18 ఏండ్లు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలని.. పేర్లు తప్పు గా ముద్రణ అయిన వారు సరిచేసుకోవాలన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో బీఎల్‌ఓలు అందుబాటులో ఉంటారని.. కాబట్టి ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.



రూ.50 లక్షలతో సీసీరోడ్లు ప్రారంభం

నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్-జోగిపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో రూ.50 లక్షల నిధులతో అభివృద్ధి పనులను చైర్మెన్ మల్లయ్య, కమిషనర్ తిరుపతి, కౌన్సిలర్ రంగ సురేష్‌లు ప్రారంభించారు. శనివారం స్థానిక కాలనీలో కొబ్బరికాయలు కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాలనీలో అవసరం ఉన్నచోట సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో జోగిపేట మాజీ మార్కెట్ చైర్మన్ మల్లికార్జున్ గుప్తా, కాలనీవాసులు సోమప్ప, శంకర్, రంగ హరి, మురళి, యాదగిరి, రాజు, సత్యం, విట్టల్, శ్రీశైలం, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



నీలం మధుకు ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వాల్సిందే

నవతెలంగాణ-గుమ్మడిదల

బహుజన వర్గాల నాయకుడు నీలం మధు ముదిరాజ్‌కు పటాన్‌చెరువు నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ కేటాయించాలంటూ అన్నారం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దర్గా బిక్షపతి ఆధ్వర్యంలో నర్సాపూర్-బాలానగర్ ప్రధాన రహదారిపై శనివారం రాస్తారోకో నిర్వహించారు. ముదిరాజ్ సామాజిక వర్గంతో పాటు సబ్బండ వర్గాలు ఏకమై కేసీఆర్ డౌన్‌డౌన్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ముదిరాజులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు పోరాటం చేశామని.. పటాన్చెరువు నియోజకవర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గానికి టికెట్ ఇవ్వకుంటే, బీఆర్ఎస్ అభ్యర్థి ఓటమికి మరో పోరాటం చేస్తామని హెచ్చరించారు. నీలం మధురాజును ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేయించి గెలిపించుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నారబోయిన శ్రీనివాస్, పుట్టి భాస్కర్, సుంకరబోయిన మహేష్, జింక గోపాల్, దేశపోయిన శ్రీనివాస్, చింతగుడ్డి రవి, దశరథ, నర్సింలు, కుమ్మరి వెంకటేష్, తుజాల్పూర్ వీరేష్, బిక్షపతి రెడ్డి, ఎంఎంఆర్ యువసేన జిన్నారం గుమ్మడిదల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



వీరభద్ర ఆలయ ప్రాంగణం నుంచి మట్టి సేకరణ

నవతెలంగాణ-గుమ్మడిదల

తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమైన గుమ్మడిదల మండలం బొంతపల్లి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ ప్రాంగణం నుంచి ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మేరీ మిట్టి మేరా దేశ్ అనే కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే టి.నందీశ్వర్ గౌడ్ శ్రీకారం చుట్టారు. బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి పిలుపు మేరకు జిన్నారం గుమ్మడిదల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి.. ఆలయ ప్రాంగణం నుంచి మట్టిని సేకరించారు. ప్రతీ గ్రామం నుంచి మట్టిని సేకరించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. భారత దేశంలోని ప్రతీ ఒక్కరు దేశభక్తిని చాటాలని సూచించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీని గద్దె దించేది ఖాయమన్నారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు చింతల యాదగిరి, నర్సంపల్లి రాజిరెడ్డి, రాఘవరెడ్డి, ప్రతాపరెడ్డి, రమేష్, ఉదయ్ కుమార్,ఆంజి రెడ్డి, ఐలేష్, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కమిటీ ఏర్పడే వరకు సమ్మె కొనసాగింపు

నవతెలంగాణ-సంగారెడ్డి

సెకండ్ ఏఎన్ఎంల సర్వీస్ క్రమబద్ధీకరణ, వేతనాల పెంపుపై ప్రభుత్వం కమిటీ వేసి సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి బోయిని ప్రసాద్ అన్నారు. సంగారెడ్డి కలెక్టరేట్ వద్ద ఏఐటియుసి ఆధ్వర్యంలో సెకండ్ ఏఎన్ఎంలు చేపడు తున్న నిరవధిక సమ్మె శనివారానికి 18వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెకండ్ ఏఎన్ఏ ంలో న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభు త్వం కమి టీని ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిందని.. ప్రభుత్వం వెంటనే కమిటీ వేసి ఏఎన్ఎంల సమస్యలను పరిష్కరించాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంల సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్యామల, ఏఎన్ఎంలు పుష్పలత, మాన్యమ్మ, రోజీ మేఘన, శ్యామలత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

మాటలు కాదు.. చేతల ప్రభుత్వం బీఆర్ఎస్

- పేదల సొంతింటి కల నెరవేర్చిన సీఎం కేసీఆర్
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు
- కొల్లూరులో 3500 'డబుల్' ఇండ్ల పంపిణీ
- హైదరాబాద్ టూ బీహెచ్‌కే.. ఆసియాలోనే అతిపెద్ద గ్రేటెడ్ కమ్యూనిటీ

నవతెలంగాణ-రామచంద్రాపురం

బీఆర్ఎస్ మాటల ప్రభుత్వం కాదని.. చేతల ప్రభుత్వమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. పటాన్చెరు నియోజకవర్గం కొల్లూరులో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇండ్లలో మొదటి విడతగా 3500 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి శనివారం ప్రారంభించి, లబ్ధిదా రులకు పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఒకప్పుడు డబ్బులు ఉన్న వారే తెల్లాపూర్ అమీన్పూర్ ప్రాంతాల్లో ఉంటారన్న భావన ఉండేదని, ఇప్పుడు అదే ఏరియాలో ముఖ్యమంత్రి



కేసీఆర్ పేదలకు ఆత్మగౌరవ భవనా లను నిర్మించి ఇచ్చారన్నారు. పేదల కలను నిజం చేసిన నిఖార్సైన నాయకుడు కేసీఆర్ అన్నారు. 9 వేల కోట్ల రూపాయల ఖర్చుతో హైదరాబాదులో ఒక లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించామన్నారు. ఈ ఒక్క రోజు 11,700 ఇండ్లను ఇస్తున్నా మన్నారు. ఇది ప్రారంభం మాత్రమేనని.. ప్రతీ నెల ఇండ్లను ఇస్తామన్నారు. కొల్లూరులో సుమారు 60 లక్షల విలువ గల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు లబ్ధిదా రులకు అందిస్తున్నామన్నారు. హైదరాబాదులో నిర్మించిన టు బిహెచ్‌కె ఆసియా ఖండంలోనే అతిపెద్ద గ్రేటెడ్ కమ్యూనిటీ అని అన్నారు. నేడు అద్భుత మైన ఇళ్ళు కట్టామని, అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. 2 బిహెచ్ కే కట్టించిన ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అన్నారు. అనంతరం ఖైరతాబాద్, నాంపల్లి, జూబ్లీహిల్స్, కార్వాన్, శేరిలింగంపల్లి, పటాన్చెరు, గోషామహల్ నియోజకవర్గాల లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఒక్కొక్క నియోజకవర్గంలో 500 మంది లబ్ధిదారులకు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, జెడ్పీచైర్‌పర్సన్ మంజు శ్రీ జైపాల్‌రెడ్డి, శాసన మండలి సభ్యులు, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, ఆయా నియోజకవర్గాల శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, మున్సిపల్ చైర్ పర్సన్ లు, జిహెచ్ఎంసీ అధికారులు, మున్సిపల్ కమిష నర్లు, జిల్లా అధికారులు, కార్పొరేటర్లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి

నవతెలంగాణ-జహీరాబాద్

18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కును కల్పించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉన్నదని ఆర్డీఓ వెంకట్‌రెడ్డి అన్నారు. ప్రతీ పోలింగ్ స్టేషన్‌లో బూత్ అధికారులను నియమించామన్నారు. ఈ మేరకు జహీరాబాద్ పట్టణంలోని వివిధ పోలింగ్ బూత్‌లను శనివారం సందర్శించి.. దరఖాస్తులను తిరిగి పరిశీలించారు. ఎన్నికల కమిషన్ కల్పించిన ఒక అవకాశాన్ని వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతీ దరఖాస్తులో పోలింగ్ బూత్ లెవెల్ అధికారులు పరిశీలించి వెంటనే ఆన్లైన్ చేయాలని ఆదేశించారు. తహసీల్దార్ ల్దార్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులను ఇబ్బందులు పెట్టొద్దు



నవతెలంగాణ-జోగిపేట

నేషనల్ హైవే అధికారలు కల్లుగీత కార్మికులను ఇబ్బందులు పెట్టొదని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో అందోల్‌లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను శనివారం కలిసి.. కల్లుగీత కార్మికుల ఇబ్బందులపైన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ రమేష్ గౌడ్, అందోల్ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. రామ్‌సాన్‌పల్లి శివారులోని జాతీయ రహదారి పక్కన కల్లుగీత కార్మికులు జీవనోపాధి కోసం గుడిసెలు వేసుకొని కల్లుగీత వృత్తి చేస్తే.. నేషనల్ హైవే అధికారులు గుడిసెలు తీసివేయాలని, అక్కడ వృత్తి చేసుకోవద్దని నోటీసులు ఇచ్చారని ఎమ్మెల్యేకు వివరించారు. అనేక ఏండ్లుగా రోడ్ల పక్కనే కల్లు అమ్మకాలు చేపట్టి ఉపాధి పొందుతున్న గీత కార్మికులను.. అక్కడ విక్రయాలు చేయవద్దు అనడంతో వారి ఉపాధి పోయే ప్రమాదం ఉందని వాపోయారు. నేషనల్ అధికారులు ఇచ్చిన నోటీసులను రద్దుచేసి, ఉపాధిని కాపాడాలని విన్నవించారు. దీంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించి.. నేషనల్ హైవే అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఎన్నో ఏండ్ల నుంచి కల్లుగీత వృత్తి దారులు జాతీయ రహదారి పక్కన కల్లు అమ్మకాలు చేపట్టి జీవిస్తున్నారని, వాళ్లను ఇబ్బందులు పెట్టొద్దని అధికారులను సూచించారు. ఇకముందు కల్లుగీత వృత్తి దారులను ఎవరు ఇబ్బంది పెట్టినా.. ఊరుకునేది లేదని.. గీత కార్మికులకు అండగా ఉంటానన్నారు. కల్లు గీత కార్మిక సల సమస్యను పరిష్కారం చేసిన ఎమ్మెల్యే కు తెలంగాణ కల్లుకార్మిక సంఘం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గంగన్న గౌడ్, దుర్గా గౌడ్, కిష్టాగౌడ్, శంకర్‌గౌడ్, మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి
- పెద్ద కంజర్లలో బీరప్ప గుడి, మల్లన్న గుడి నిర్మాణాలకు రూ.10 లక్షల విరాళం

నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గంలో కులం, మతం, ప్రాంతం తేడా లేకుండా అన్ని మతాల ప్రార్థన స్థలాల నిర్మాణాలకు, ఆలయాల అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో శనివారం నూతనంగా నిర్మించతలబెట్టిన మల్లన్న స్వామి దేవాలయం, బీరప్ప స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఆలయాల నిర్మాణాలకు మొదటి విడతగా రూ.10 లక్షల విరాళం అందించారు. ఆలయాల పూర్తి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు సొంత నిధులతో 180కి పైగా దేవాలయాలు, 100కు పైగా



మసీదులు, చర్చిలు నిర్మించామన్నారు. మానసిక ప్రశాంతత కోసం ప్రతీ ఒక్కరు భగవంతుడి ఆరాధన చేయాలని కోరారు. ఒగ్గు కళాకారులు, డప్పు వాయిద్యాలు, బోనాలతో జీఎంఆర్‌కు గ్రామస్తులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనం తరం గ్రామంలోని తెలంగాణ తల్లి విగ్రహం, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమాల్లో గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, చిన్నకంజర్ల సర్పంచ్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ హరిశంకర్ గౌడ్, గోపాల్ రెడ్డి, గ్రామ ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

సబ్బండ వర్గాల అభివృద్ధే ధ్యేయం

నవతెలంగాణ-పుల్కల్

సబ్బండ వర్గాలకు సమాన న్యాయంతో పాటు.. వారిని అన్ని విధాల అభివృద్ధి చేయడమే తమ ధ్యేయమని ఆందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండల పరిధిలోని కోడూరు గ్రామంలో గొల్ల కురుమలకు రెండో విడత గొర్రెల యూనిట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా వాటిని అమలు చేయడంలో సీఎం కేసీఆర్ ముందంజలో ఉన్నారన్నారు. అందోల్ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామానికి సంక్షేమ పథకాలను చేరవేశామన్నారు. ముఖ్యంగా గొల్ల కురుమలకు ప్రతీ కుటుంబానికి 30 చొప్పున గొర్రెలను అందించామన్నారు. నాడు 30 గొర్రెలు ఇస్తే.. నేడు అవి 300కు చేరడం ఎంతో హర్షించదగ్గ విషయమన్నారు. కాబట్టి నిత్యం



ప్రజా అభివృద్ధిని కాంక్షించే బీఆర్ఎస్‌కు ప్రజలు అండగా ఉండాలని.. ఆందోల్ గడ్డపై మళ్లీ గులాబీ జెండా రెపరెపలాడాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్, పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెయింట్ ఆంథోనీస్ ద్వి దశాబ్ది ఉత్సవాలు



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్‌లో గల సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల 20 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా.. ద్వి దశాబ్ది ఉత్సవాలు, స్వాగత వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ వ్యాఖ్యాత, మోటివేటర్ స్పీకర్ వేణు కళ్యాణ్ విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు కెరియర్ తల్లిదండ్రులు గురువుల పట్ల గౌరవించాలన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో అనుసరించాల్సిన, పాటించాల్సిన అనేక విషయాలను గురించి తెలుపుతూ విద్యార్థులకు నూతన ఉత్తేజాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఈ సాల్మన్‌రెడ్డి వేణు కళ్యాణ్‌ను శాలువాతో సత్కరించి మేమంటో అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఈ జ్యోతిరెడ్డి మాట్లాడుతూ.. కళాశాలలో గత 20 ఏండ్లుగా సాధించిన అనేక అద్భుత విజయాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నృత్య ప్రదర్శనతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఆంథోనీస్ ఎడ్యుకేషన్ మేనేజ్మెంట్ తరపన జైబాల్ రెడ్డి, విజయరెడ్డి, అరుణరెడ్డి, పప్పులమ్మ, కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

రహదారి పక్కనే వ్యర్థాలు పారబోత

- దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న స్థానికులు
- ఎల్లిగడ్డ పరిశ్రమ ఇష్టారాజ్యం
- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-పుల్కల్

ఉమ్మడి మండల పరిధిలోని గంగోజీపేట, తాడుదాన్‌పల్లి ఈ రెండు గ్రామాల మధ్య ఎల్లిగడ్డ పరిశ్రమ ఉంది. సదరు యజమాన్యం పరిశ్రమ వ్యర్థాలను ఇష్టానుసారం రహదారి పక్కన పారబోస్తున్నారు. దీంతో ఆ వ్యర్థాల నుంచి వస్తున్న దుర్వాసనతో వాహనదారులు, చుట్టుపక్కల ఉన్న ఇరు గ్రామాల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్వాస తీసుకోవడానికి కూడా ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఈ విషయాన్ని పలుమార్లు పరిశ్రమ యజమాన్యం దృష్టికి తీసుకెళ్లినప్పటికీ.. 'మా ఇష్టం.. ఎక్కడ పడితే అక్కడ వేస్తాం' ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. మీ పట్టా భూముల్లో వేయడం లేదు కదా.. ప్రభుత్వ స్థలంలో వేస్తున్నాం.. ఏమి చేస్తారో చేసుకోండి' అంటూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇదే విషయాన్ని



ఇరు గ్రామాల సర్పంచ్‌ల దృష్టికి తీసుకెళ్లగా.. అది నా పరిధి కాదు అని ఒకరు.. నా పరిధి కాదు అని మరొకరు ఒకరిపైఒకరు చెప్పుకుంటూ చేతులు దులుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసన మూలంగా అటు నుంచి వెళ్లాలంటేనే ప్రజలు భయపడాల్సిన దుస్థితి నెలకొన్నది. ముక్కులకు బట్టలు కట్టుకుని ఆ ప్రాంతం దాటాల్సి వస్తోందని స్థానికులు, ఆ రోడ్డు గుండా వెళ్లేవారు వాపోతున్నారు. ప్రజల ఇబ్బందులు పట్టించుకోని సర్పంచ్‌లపై తగిన చర్యలు తీసుకుని.. సదరు పరిశ్రమపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా నీలం మధు

నవతెలంగాణ-గుమ్మడిదల

మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబానికి చెందిన ఇద్దరు మైనార్టీ సోదరులు కటికె శావుద్దీన్, మహ్మది బేగం ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడి.. వైద్యానికి డబ్బుల్లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం బహుజన వర్గాల ముద్దు బిడ్డ చిట్కుల్ సర్పంచ్ నీలం మధు ముదిరాజ్ దృష్టికి శనివారం రాగా.. ఆయన వెంటనే స్పందించి ఎన్ఎంఆర్ యువసేన సభ్యుల ద్వారా రెండు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో దేవునిచెరువు నర్సింలు, జిన్న నాగయ్య,



భిక్షపతిరెడ్డి, తుడుం శ్రీనివాస్, శ్రీశైలం, ఇసాక్, శ్రీకాంత్ గౌడ్, భద్రయ్య, అశోక్, ఆంజనేయులు, రజీముద్దీన్, కనకరాజు, వీరేశ్, షఫీ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటాం



నవతెలంగాణ-పుల్కల్

బీఆర్ఎస్ గ్రామాధ్యక్షులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులైన అంతంగారి మల్లేశం శుక్రవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ శనివారం మీన్పూర్ గ్రామానికి వచ్చి మల్లేశం భౌతికాయంపై పుష్పగుచ్ఛం అందించి శ్రద్ధాంజలి ఘటించారు. పార్టీ కోసం చురుకుగా పనిచేసే కార్యకర్త ఒక్కసారిగా గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమన్నారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఆయన వెంట పార్టీ సీనియర్ నాయకులు జైపాల్ రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు మాచర్ల విజయకుమార్, పుల్కల్ ఎంపీటీసీ శ్రీనివాస్ చారి, పీఏసీఎస్ డైరెక్టర్ మహేష్ బాబు, ఇటిక్యాల సర్పంచ్ రాదయ్య తదితరులు ఉన్నారు.

మృతుని కుటుంబానికి అండగా ఉంటాం..

బీజేవైఎం మండల ఉపాధ్యక్షులు అంతంగారి వరప్రసాద్ తండ్రి మల్లేశం గుండెపోటుతో మృతి చెందగా.. బీజేపీ ఆందోల్ కన్వీనర్ ఉదయ్ బాబుమోహన్ హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకొని మల్లేశం భౌతిక కాయానికి శ్రద్ధాంజలి ఘటిం చారు. అనంతరం వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా అంత్యక్రియల కోసం కొంత నగదును అందజేశారు. ఆయన వెంట బీజేపీ మండలాధ్యక్షులు కుమ్మరి పాండరీ, చౌటకూర్ మండల అధ్యక్షులు శేఖర్ గౌడ్, బీజేవైఎం అధ్యక్షులు కార్తీక్ గౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు శ్రీశైలం, ఉపాధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి భగవంతు, హరీష్, యాదగిరి, సాయి తదితరులు పాల్గొన్నారు.

జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయించాలి

నవతెలంగాణ-హత్నూర

తెలంగాణ రాష్ట్రంలో 60 లక్షల అత్యధిక జనాభా కలిగిన ముదిరాజులకు జనాభా ప్రాతిపదికన వచ్చే ఎన్నికల్లో ఆయా రాజకీయ పార్టీలు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించాలని నర్సాపూర్ నియోజకవర్గ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దిగంబర ముదిరాజ్ డిమాండ్ చేశారు. హత్నూర మండలం దౌల్తాబాద్‌లో శనివారం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ, ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులు ముది రాజులకు కల్ల బొల్లి మాటలు చెబుతూ.. ఎమ్మెల్యే టికెట్ల విషయం వచ్చే సరికి ముదిరాజులకు కేటాయించకుండా నిర్లక్ష్య ంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో ని ముదిరా జులు రాజకీయ అవకాశాలు కల్పించే పార్టీలకే మద్దతు తీయాలని తెలిపారు. కాగా ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధిని సాధించి రాజ్యాధికారం దక్కించుకునేందుకు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. ముదిరాజులకు ప్రాధాన్యత కల్పిస్తూ ఎమ్మెల్యే టికెట్లు కేటాయించిన పార్టీలకే ముదిరాజులు మద్దతు తెలపాలని సూచించారు. కాగా సీఎం కేసీఆర్ ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ప్రకటించిన బీఆర్ ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో రాష్ట్రవ్యాప్తంగా ఏ



ఒక్క ముదిరాజ్ కులస్తుడికి ఎమ్మెల్యే టికెట్ కేటాయించకపోవడం బాధాకరమన్నారు. పటాన్‌చెరు నుంచి ముదిరాజ్ ముద్దుబిడ్డ నీలం మధుకు టికెట్ కేటాయిస్తారని నియోజకవర్గ ప్రజలు ఎదురుచూసినప్పటికీ.. మొండి చేయి చూపడంతో రాష్ట్రవ్యాప్తంగా ముదిరాజులు బీఆర్ఎస్ పట్ల అసహనం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల నాయకులు ముదిరాజ్ కులస్తులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయించి తగిన గౌరవం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో హత్నూర మండల ఎంపీటీసీల ఫోరమ్ అధ్యక్షుడు రాజేం దర్, జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరి మహేష్, షేర్ఖాన్పల్లి సర్పంచ్ లక్ష్మీనారాయణ, ముదిరాజ్ నాయకులు అంబటి అర్జున్ మణిదీప్, రాజు, రాజేందర్, మన్నె రమేష్, కొన్యాల సత్యం, విటల్, కృష్ణ, శ్రీనివాస్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే జిఎంఆర్‌కే ముదిరాజుల మద్దతు

నవతెలంగాణ-జిన్నారం

పటాన్‌చెరు ఎమ్మెల్యే మైపాల్‌రెడ్డికే ముదిరాజుల మద్దతంటూ.. మండల ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, పలువురు ముదిరాజ్ వర్గం ప్రజాప్రతినిధులు శనివారం ప్రత్యేకంగా సమావేశమై ఏకగ్రీవంగా తీర్మానించారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు శెట్టి శివరాజ్, సర్పంచులు ఆంజనేయులు, జనార్ధన్, చిట్ల సత్యనారాయణ, మాజీ సర్పంచులు పూజారి రాజు, జింకల శివరాజ్, మాచబోయిన మల్లేష్, గడ్డపోతారం సర్పంచ్ మమతా పెంటేశ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు అశోక్ బృందం, వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ వర్గం ప్రతినిధులు సమావేశంలో పాల్గొని ముదిరాజుల మద్దతు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికే అంటూ ముక్తకంఠంతో తీర్మానించారు. అభివృద్ధి బాటలో నడవాలంటే అది ఎమ్మెల్యే జిఎంఆర్‌తోనే సాధ్యమవుతుందని, రాబోయే ఎన్నికల్లో హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు నీలం మోహన్, ఆంజనేయులు, అశోక్, ఆది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ముదిరాజ్‌లంతా నీలం మధు వైపే..

నవతెలంగాణ-పటాన్‌చెరు

ముదిరాజ్‌లంతా నీలం మధు ముదిరాజ్ వైపే ఉంటారని జిల్లా మత్స్యశాఖ డైరెక్టర్ సుంకరబోయిన మహేష్, జిన్నారం మండల ముదిరాజ్ అధ్యక్షులు నారబోయిన శ్రీనివాస్ అన్నారు. పటాన్‌చెరు మండలం పెద్ద కంజర్లలోని మల్లారెడ్డి ఫంక్షన్‌హాల్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ.. నలుగురు ముదిరాజ్ సర్పంచ్‌లు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి మద్దతుగా మాట్లాడడం సిగ్గుచేటని మండిపడ్డారు. ఎమ్మెల్యేకు మద్దతు అని చెప్పిన ముదిరాజ్ సర్పంచ్‌లు దమ్ముంటే రాజీనామా చేసి మళ్లీ గెలవాలని సవాల్ విసిరారు. తనకు బీ-ఫాం రాదనే భయంతో ఎమ్మెల్యే ఇలా మాట్లాడిస్తున్నారన్నారు. నీలం మధు వెంట యావత్తు ముదిరాజ్ లోకం అండగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి వీర్నాల సత్యనారాయణ, గ్రామాధ్యక్షులు చిరుమణి సురేష్, మస్కురి వెంకటేష్, శ్రీశైలం, భాస్కర్, అశోక్, గణేష్, భిక్షపతి, మధుసూధన్, మహేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
ఆదివారం | సెప్టెంబరు 03 2023 | www.navatelangana.com

ఏడుపాయల ఈవోను చర్లపల్లి జైలుకు పంపాలి



ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్

నవతెలంగాణ-కొల్చారం

పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గ భవాని ఆలయ ఈవో శ్రీనివాస్‌ను వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేసి చర్లపల్లి జైలుకు పంపాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు పుర్ర ప్రభాకర్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎలాంటి ప్రభుత్వ సెక్యూరిటీ లేకుండా వనదుర్గ భవాని ఆలయం నుంచి 2 కిలోల బంగారం, 100 కిలోల వెండి, అమ్మవారికి భక్తులు సమర్పించిన సొమ్మును ఆలయ ఈవో శ్రీనివాస్ నిబంధనలకు విరుద్ధంగా బంగారం, వెండిని కరిగించేందుకు హైదరాబాద్‌కు తీసుకెళ్లి తిరిగి అర్ధరాత్రి సొమ్మును తీసుకువచ్చి తన ఇంట్లో పెట్టుకోవడం చట్టరిత్యా నేరమన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఈవో శ్రీనివాస్‌పై కఠిన చర్యలతోపాటు 420 కేసు నమోదు చేసి చర్లపల్లి జైలుకు తరలించాలని డిమాండ్ చేశారు. అలాగే విషయం తెలుసుకున్న మీడియా కవరేజ్‌కు వెళ్తే వారిపై దురుసుగా ప్రవర్తించడం సరైంది కాదన్నారు. ఇప్పటికే ఆలస్యం అయినందున తక్షణమే అతనిపై సమగ్ర విచారణ జరిపి అదుపులోకి తీసుకోవాలని కోరారు.

భార్యాభర్తల గొడవతో పసికందు మృతి



నవతెలంగాణ-పెద్దశంకరంపేట : భార్యాభర్తల గొడవతో పసికందు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మండల కేంద్రమైన పెద్ద శంకరంపేటలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... పెద్ద శంకరంపేటకు చెందిన పున్నయ్య శ్యామల కుమార్తె జనుముల నిర్మల బాలింత. తల్లిగారి ఇంట్లో ఉంటోంది. నిర్మల భర్త జనుముల రమేష్ శుక్రవారం రాత్రి పెద్ద శంకరంపేటలోని అత్తగారింటికి వచ్చి తన భార్యను కుమారులను తనతో పంపించాలని గొడవకు దిగాడు. మద్యం మత్తులో ఉన్న రమేష్ రాత్రి సమయంలో 45 రోజుల వయస్సు గల కుమారుడు జస్వంత్‌ను ఇప్పుడే తన ఇంటికి తీసుకువెళ్తానని పట్టుబట్టాడు. తొట్టెల్లోంచి బాలుడిని లాక్కొని వెళ్తున్న క్రమంలో భార్యాభర్తలు ఇద్దరి మధ్య తోపులాట జరిగింది. తల్లి పిల్లవాడికి పాలు ఇచ్చి ఉదయం లేచి చూసేసరికి జస్వంత్ మతి చెంది ఉన్నాడు. తండ్రి తోపులాడటంతో జస్వంత్ మృతి చెందాడని కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. సమాచారం అందుకున్న ఎస్సై బాలరాజ్ పోలీస్ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. బాలుడి మతదేహాన్ని పోస్టుమార్టం జోగిపేట ఆసుపత్రికి తరలించారు. నిర్మల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బాలరాజు వివరించారు.

గొల్ల కుర్మలకు గొర్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని కే వెంకటాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి గొల్ల కురుమలకు 12 యూనిట్ల గొర్లను పంపిణీ చేశారు. దళితవాడలో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు పనులను ప్రారంభించారు. ఐకెపి మహిళ భవనానికి రూ.5 లక్షలను మంజూరు చేసి భూమి పూజ చేశారు. అనంతరం పద్మా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాకముందు కరెంట్ విషయంలో నీటి విషయంలో నిధుల విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నామని తెలంగాణ ఏర్పడిన తర్వాత ఒక్కొక్కటి తొలగించుకుంటున్నామన్నారు. రైతు బీమా, రైతు బంధు, దళిత బంధు, బీసీ కులవృత్తులకు లక్ష రూపాయల చొప్పున ప్రభుత్వం అందిస్తుందన్నారు. షౌకత్ పల్లి, కాసింపూర్ తాండ, నూతన గ్రామ పంచాయతీలుగా ఏర్పరచుకోవడం జరిగిందన్నారు. షౌకత్ పల్లి గ్రామానికి సీసీ రోడ్ల గురించి రూ.15 లక్షలను కేటాయిస్తున్నామన్నారు. నిజాంపేట మండల కేంద్రంలో బీసీ కాలనీకి చెందిన మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. అనంతరం గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు దయాకర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి ఏ పని అడిగినా వెంటనే స్పందించి నిధులు కేటాయిస్తున్నారన్నారు. సీసీ రోడ్లకు దాదాపుగా రూ.75 లక్షలు కేటాయించించారన్నారు. వెంకటాపూర్ తండా బీటీ రోడ్డు చేయడానికి కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిల్ కుమార్, ఎంపీపీ సిద్ధ రాములు, మండల బీఆర్ఎస్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, నార్లాపూర్ సర్పంచ్ అమర సేన రెడ్డి, కల్వకుంట పిఎసిఎస్ చైర్మన్ అందే కొండల్ రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ సంపత్, ఆలయ కమిటీ చైర్మన్ ఆకుల మహేష్ ,తిప్పనగుల్ల సర్పంచ్ చంద్ర వర్దిని, నిజాంపేట సర్పంచ్ అనూష, నందిగామ సర్పంచ్ ప్రీతి, బాల్ రెడ్డి, నియోజకవర్గ ఇన్చార్జి రంజిత్ గౌడ్, నిజాంపేట గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు నాగరాజు, యూత్ అధ్యక్షులు మావురం రాజు, బీఆర్ఎస్ నాయకులు దయాకర్ ,సంఘు స్వామి, అబ్దుల్, స్వామి, నాయిని లక్ష్మణ్, మహేష్, నూర్ భాషా అధ్యక్షుడు అబ్దుల్ పాషా, గోపరి నరసింహులు, లచ్చిరెడ్డి, మహిపాల్, రాజేందర్ ధర్మారెడ్డి, చౌకత్ పల్లి మలావత్ రాజు పత్తి నాయక్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



దళిత బంధును సద్వినియోగం చేసుకోవాలి

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దళిత బంధు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ రమేష్ అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో దళిత బంధు లబ్ధిదారులతో పాటు దళితులందరికీ అవగాహన సమావేశం నిర్వహించారు. దళితుల ఆర్థిక అభివృద్ధి కోసం ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని ఆయన వివరించారు. వ్యాపార రంగాలలో దళిత బంధు పథకానికి సంబంధించిన డబ్బులను వినియోగించి ఆర్థికంగా ఎదగాలన్నారు. కోళ్ల పెంపకం, పాలకేంద్రం మెడికల్, దుకాణాలు, పశు సంరక్షణ, కూరగాయల సాగు, వాటర్ ప్లాంట్ యూనిట్లు టైల్స్ తదితర స్కిల్స్ ఉన్న రంగాలను ఎంచుకొని ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పెద్ద శంకరంపేట మండలంలో ఇప్పటివరకు 136 మంది దళిత బంధు పథకం కింద అర్హులుగా ఎంపికయ్యారని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ ఈడీ విజయలక్ష్మి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి నరసయ్య, పశు సంవర్ధన్ శాఖ జెడి విజయ శేఖర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి రవి ప్రసాద్, ఎంపీపీ జంగం శ్రీనివాస్ ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఎంపీఓ విట్టల్ రెడ్డి, మండల పశు వైద్యాధికారి నాగార్జున పాటిల్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు కుంట్ల రాములు ఎంపీటీసీలు వీణ సుభాష్ గౌడ్ రైతుబంధు అధ్యక్షుడు సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పించిన పోలీసులు





నవతెలంగాణ-నార్సింగి

మెదక్ జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు శనివారం నార్సింగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పోలీసు కళా బృందం, షి టీమ్‌ల ద్వారా పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డయల్ 100 ఉపయోగాలను, సైబర్ నేరాలపై అవగాహన, రోడ్డు ప్రమాదాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, విద్యార్థులు చెడు మార్గాలను విడనాడి సత్ప్రవర్తనతో జీవించాలని, అమ్మా నాన్నల విలువ తెలుసుకుని, అనుకున్న లక్ష్యాన్ని చేరుకుని సమాజంలో గౌరవంగా జీవించాలని పాటల ద్వారా, మాటల ద్వారా, మ్యాజిక్ షో ద్వారా పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయి విద్యార్థుల భవిష్యత్తులో చెడు అలవాట్లకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో జీవించాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఏఎస్ఐ మానిక్ ప్రభు, కళా బృందం సభ్యులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది చెరువులో దూకి యువకుడు మృతి





నవ తెలంగాణ-నర్సాపూర్

ఉద్యోగం దొరక్క జీవితంపై విరక్తి చెంది ఓ యువకుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సంఘటన శనివారం. నర్సాపూర్ పట్టణంలో చోటు చేసుకుంది. ఎస్సై శివకుమార్ కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి. మండల పరిధిలోని తుజాల్ పూర్ గ్రామానికి చెందిన గాలి ఆంజనేయులు నర్సాపూర్‌లో నివసిస్తున్నారు. ఆంజనేయులుకు ఇద్దరు కుమారులు ఒక కూతురు ఉన్నారు. చిన్న కుమారుడు గాలి చరణ్ కుమార్ (31) డిగ్రీ వరకు చదువుకున్నాడు. అటు తర్వాత ఇంటి వద్దనే ఉంటూ వ్యవసాయ పనులు చేసుకుంటున్నాడు. .ఏదైనా ఉద్యోగం చూసుకుందామని ప్రయత్నించగా ఎక్కడ ఉద్యోగం లభించలేదు. దీంతో జీవితంపై విరక్తి చెంది శుక్రవారం రాత్రి నర్సాపూర్ రాయరావు చెరువులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. చెరువులో పడ్డ చరణ్ కుమార్ మృతదేహం రాత్రి లభించకపోగా మరుసటి రోజు శనివారం ఉదయం జాలర్లు, అగ్నిమాపక సిబ్బంది, సహాయంతో చరణ్ కుమార్ మృతదేహన్ని వెలికి తీశారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. మృతుడి తండ్రి గాలి ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి


మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



నవతెలంగాణ-వెల్దుర్తి

ప్రజాస్వామ్యంలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. శనివారం మాసాయిపేట మండలం రామంతపూర్ గ్రామపంచాయతీలో బూతు లెవల్ అధికారుల ఆధ్వర్యంలో ఓటర్ జాబితా సవరణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. మెదక్ జిల్లాలో 579 పోలింగ్ స్టేషన్లు ఉన్నాయన్నారు. అందులో మెదక్, నర్సాపూర్, నియోజకవర్గాల్లో అధికారులు ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం నిర్వహిస్తు న్నారన్నారు. ప్రతి ఒక్క పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన ఓటర్ జాబితా డ్రాఫ్ట్ బి ఎల్ ఓల వద్ద అందుబాటులో ఉందన్నారు. ఓటర్ జాబితా సవరణ కార్యక్రమం సెప్టెంబర్ 2, 3, తేదీల్లో ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో బూతు లెవల్ అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఈయన వెంట తహసిల్దారు జ్ఞాన సరస్వతి ఆర్ఐ దన్ సింగ్ విగ్నేశ్వర్ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ వేణుగోపాల్ రెడ్డి బూతు లెవల్ అధికారులు ఉన్నారు.

అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవ్



నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

చిన్న పిల్లలకు మంచి పౌష్టికాహారాన్ని అందిచడంతోనే వారు ఆరోగ్యంగా ఉంటారని తూప్రాన్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ భైరం ఉమా సత్యలింగం సూచించారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 8వ అంగన్‌వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ పిల్లలో మంచి శారీరక ధృఢత్వం కలిగి ఉండాలంటే మంచి పోషకాలు ఉన్న ఆహారాన్ని అందించాలన్నారు. దాంతో పాటు చిన్న పిల్లలకు తల్లి పాలు ఎంతో ముఖ్యమన్నారు. ఆకు కూరల్లో చాలా విటమిన్లు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్ వైజర్ సునిత, అంగన్‌వాడి టీచర్ రేణుక, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది దుర్గారెడ్డి, మహిళలు, బాలింతలతో పాటు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

ఈ పోస్‌లో క్రయ విక్రయాలు నమోదు చేయాలి

నవతెలంగాణ -పాపన్నపేట

ఎరువుల క్రయ విక్రయాలు ఈ పోస్ మిషన్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ అన్నారు. శనివారం ఆయన ఏడీఏ విజయ నిర్మల, వ్యవసాయ అధికారి కృష్ణతో కలిసి ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపులలో రికార్డులు సరిగా ఉంచాలని కోరారు. ఎరువులు, పురుగు మందులపై అవగాహన కలిగి వుండాలన్నారు. ప్రతి రోజు స్టాక్ బోర్డ్ రాయాలని చెప్పారు. రైతు అడిగిన ఎరువులను మాత్రమే అంద జేయాలని, ఎలాంటి అటాచ్ మెంట్ లు పెట్టొద్దని అన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలి

- సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బసవరాజు, కె.మల్లేశం
- కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల కరపత్రం



నవతెలంగాణ-మెదక్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీపీ(ఐ)ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బసవరాజు పేర్కొన్నారు. శనివారం మెదక్ జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో వాడవాడకు తిరిగి కరపత్రం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యావసర సరుకుల ధరలు రోజు రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్య పేద ప్రజలు ఏమి కొని తినలేని పరిస్థితిలో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వలన సామాన్య మధ్యతరగతి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు నిత్యావసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలన్నారు. మార్కెటింగ్ వ్యవస్థను పటిష్టపరిచే బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టాలని, పేదలపై వేసిన పన్నుల భారాన్ని పూర్తిగా తగ్గించాలని, కార్పొరేట్ సంస్థలపై ఆదాయపు పన్నులను 50 శాతానికి పెంచాలన్నారు. ఉపాధి హామీ పనులకు కేటాయింపులను మూడు రేట్లు పెంచాలని విద్యా వైద్య సౌకర్యాలు ఉచితంగా కల్పించాలన్నారు. దేశంలో యువత ఉపాధి ఉద్యోగం లేక నిరుద్యోగులుగా తిరుగుతున్నారన్నారు. డిగ్రీలు పీజీలు చదివినా కూలీ పనులకు అడ్డా మీదకు పనులకు హమాలీ పనులకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. దళితులు గిరిజనులకు మూడు ఎకరాల భూమి ఇవ్వలేదన్నారు. కార్మికులకు కనీస వేతనాల జీవోలను సవరించలేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం పక్కనపెట్టి కొత్తగా గృహలక్ష్మి పథకం తెచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ, శేఖర్, పోచయ్య, రాజు పాల్గొన్నారు.



నవతెలంగాణ-హవేలి ఘనాపూర్

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని దేశవ్యాప్తంగా గ్రామాలలో ఐదవ తేదీన మండల కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు కే మల్లేశం అన్నారు. శనివారం హవేలి ఘనపూర్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యావసర సరుకులు ధరలు రోజు రోజుకు ఆకాశాన్ని అంటుతున్నాయని, సామాన్య పేద ప్రజలు ఏమి కొని తినలేని పరిస్థితిలో ప్రజలు అల్లాడుతున్నారన్నారు. 2014 లో ఉన్న ధరలకు పరిశీలిస్తే నేడు 50 శాతం నుండి 200 శాతం పెరిగాయని ఆరోపించారు. ఉద్యోగాలు ఉపాధి లేనివాళ్ల గ్రామాలలో ఉపాధి హామీ పని చేసుకుని బతికేటటువంటి గ్రామీణ పేద ప్రజలు ఉపాధి హామీ పనిలో ఎక్కువమంది జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ప్రతిపక్షాలు కేంద్రంతో పోరాడి 2005 వ సంవత్సరంలో ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువస్తే నేడు బీజేపీ ప్రభుత్వం కనీస జీవనాధారంగా ఉన్న ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు తగించారన్నారు. యువత ఉపాధి ఉద్యోగం లేక నిరుద్యోగులుగా తిరుగుతున్నారన్నారు డిగ్రీలు పీజీలు చదివిన వారు కూడా కూలీ పనులకు అడ్డా మీదకు పనులకు హమాలీ పనులకు వెళ్తున్నారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు యోశోబ్, సత్యనారాయణ, శ్రీనివాస్, శేఖర్, పోచయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పక్కనున్న కల్లు దుకాణాలు తొలగించాలి



నవతెలంగాణ-పాపన్నపేట

పాపన్నపేట మండల పరిధిలోని చాలా గ్రామాల్లో రోడ్డు పక్కనే కల్లు దుకాణాలు ఏర్పాటు చేశారని అందులోనే బెల్ట్ షాపు నిర్వహిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని వివిధ గ్రామాల సర్పంచులు ఆరోపించారు. శనివారం పాపన్నపేటలో ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అరికెల సర్పంచ్ కవిత రవీందర్ తదితరులు మాట్లాడుతూ ఎల్లాపూర్ నుంచి అరికెల వరకు రోడ్డు పక్కనే కల్లు దుకాణాలను నడిపిస్తూ అందులో బెల్ట్ షాపులు నిర్వహిస్తుండడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, అయినా అధికారులెవరూ పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. పాపన్నపేట ఎంపీడీవో జగదీశ్వరా చారి మాట్లాడుతూ 12000 బతుకమ్మ చీరలు మండలానికి వచ్చాయన్నారు. 251 పింఛన్లు పెండింగ్‌లో ఉన్నాయని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. డాక్యతాండ, యూసఫ్ పేట గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఉన్నాయని సర్పంచులు హిరాలాల్, దానయ్య సభలో విన్నవించగా త్వరలో పూర్తి చేస్తామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు. పొడిచన్నల్లి పి హెచ్ సి పరిధిలో 26148 మంది జనాభా ఉన్నారని, 6 సబ్ సెంటర్ లు ఉన్నాయని సంబంధిత వైద్యాధికారి పేర్కొన్నారు. మెదక్ బస్సు డిపోకు రోజు రూ.12,87, లక్షల ఆదాయం వస్తుందని, కేవలం రాఖీ పౌర్ణమి రోజు రూ.23,99 లక్షల ఆదాయం సమకూరిందని ఆర్టీసీ పిఆర్ఓ రమేష్ వెల్లడించారు. బస్సులు తక్కువగా ఉండడం కారణంగా అన్ని రూట్లలో బస్సులు తిప్ప లేకపోతున్నామన్నారు. మండలంలో 45 రేషన్ దుకాణాలు ఉన్నాయని తహసిల్దార్ లక్ష్మణ్ బాబు పేర్కొన్నారు. ఆర్ఐ లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నామని ఆయా గ్రామాల సర్పంచులు పేర్కొనగా కలెక్టర్‌కు విన్నవించామని తహసిల్దార్ సమాధానం ఇచ్చారు. అనంతరం ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్లకుండా వైద్యాధికారులు, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలని, మెరుగైన సేవలు అందిస్తే ప్రైవేట్ ఆస్పత్రులకు ఎందుకు వెళ్తారన్నారు. ఆపరేషన్లు ప్రోత్సహించకుండా సాధారణ ప్రసవాలకు కృషి చేయాలన్నారు. విద్యుత్ అధికారులు, సిబ్బంది ప్రశ్నిస్తేనే పనిచేస్తారా అంటూ నామమాత్రంగా పనులు చేయవద్దన్నారు. పదే పదే సభలో కరెంటు సమస్యలు పరిష్కరించలేదని ప్రజా ప్రతినిధులు సభలో తెలపడం మాకు ఇక్కడ కూర్చోవడం ఇబ్బందిగా ఉందని వాపోయారు. వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గౌస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వేదింపులు భరించలేక భర్తను చిత్రహింసలకు గురిచేసి హత్య చేసిన భార్య

- క్రూరాతి క్రూరంగా చిత్రహింసకు గురిచేసి చంపిన భార్య
- గదిలో బంధించి కళ్లల్లో కారంకొట్టి మరీ హింసించిన భార్య





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రతి రోజు భర్త తాగి వచ్చి భార్యను వేదింపులకు గురిచేయడంతో అది భరించలేని భార్య భర్తను తాళ్ళతో కట్టేసి కంట్లో కారంపొడి పోసి మర్మాంగంపై వేడినీరు పోసి అత్యంత క్రూరంగా చిత్రంహింసలకు గురిచేయడంతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. తిరిగి భర్త తమ్ముడికి సమాచారం అందించడంతో మరిది పోలీసులకు సమాచారం అందించడంతో అపస్మారక స్థితిలో ఉన్న వెంకటేష్‌ను ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ సంఘటన తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామంలో శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన దొడ్ల వెంకటేష్ (36)కు గత కొన్ని సంవత్సరాల క్రితం సిద్దిపేట జిల్లా దండుపల్లి (బొర్రగూడెం)కు చెందిన దొడ్ల విజయతో వివాహం జరిగింది. కాగా వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. కాగా దొడ్ల వెంకటేష్ ప్రతి రోజు మద్యం సేవించి భార్య విజయను వేదింపులకు గురిచేసే వాడని తెలిపారు. దాంతో భార్య వేదింపులు భరించలేక భర్తను చంపాలనే పథకాన్ని పన్నింది. దాంతో శుక్రవారం సాయంత్ర ఇంట్లోని ఓ గదిలో వెంకటేష్‌ను తాళ్ళతో బందించింది. దాంతో ఆగకుండా వెంకటేష్‌ను చిత్రహింసలకు గురిచేసింది. కళ్లలో కారం చల్లడంతో పాటు మర్మాంగంపై వేడి వేడి నీరు వేయడం, నోట్లో వేడి వేడి టీని పోయడం లాంటి క్రూరాతి క్రూరమైన చర్యలకు పాల్పడింది. అనంతరం ఏమి ఎరుగని విదంగా భర్త తమ్ముడికి ఫోన్ చేసి మీ అన్న మూలుగుతున్నాడు తీసుకెల్లాలని తెలిపింది.. దాంతో అక్కడికి వెళ్లి తమ్ముడు అన్న పరిస్థితిని చూసి వెంటనే తాళ్ళను కత్తిరించి పోలీసులకు సమాచారాన్ని అందజేశాడు. వెంటనే పోలీసులు అక్కడికి వెళ్లి వెంకటేష్‌ను తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మద్యాహ్నం మృతి చెందాడు. ఈ మేరకు తూప్రాన్ ఎస్ఐ 2 యాదగిరి కేసు నమోదు చేసుకుని హత్యకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నట్టు తెలిపారు.

సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఎంపీపీ

- అధికారులపై చర్యలకై ఆదేశాలు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మూడు నెలలకు ఒక సారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి కూడా అధికారులు రాకుండా గైర్హాజరు కావడమేంటని వారికి ప్రజల సమస్యలు పట్టవా అంటూ సమావేశానికి రాని అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ సూచించారు. శనివారం మనోహరాబాద్ మండల సర్వసభ్య సమావేశాన్ని మండల ఎంపీపీ కార్యాల ఆవరణలో ఎంపీపీ పురం నవనీతరవి ముదిరాజ్ అధ్యక్షతన ఎంపీడీవో యాదగిరిరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేవానికి ఆర్‌డబ్ల్యూఎస్, ఎంఈవో, వైద్యారోగ్య, తహశీల్దార్, వ్యవసాయ శాఖ, ఐసీడీఎస్, ఐకేపీ తదితర శాఖల అధికారులు హజరయ్యారు. కాగా సమావేశంలో వెటర్నరీ శాఖ ద్వార సమాచారాన్ని తెలపాలని తెలపడంతో కింది స్థా అధికారి రావడంతో డాక్టర్ ఎందుకు రాలేదని రాలేదని పదిహేను రోజుల ముందే ఎజెండా అందజేసినటప్పటికి సమావేశానికి ఎందుకు రావడంలేదని ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో మీటింగ్‌కు వస్తే డాక్టరే రావాలని లేదంటే రావద్దని సూచించారు. అలాగే విద్యుత్ శాఖ ద్వార కింది స్థాయి అధికారి రావడంతో అధికారులకు ప్రజల సమస్యలు పట్టవా అని సమావేశానికి ఎందుకు రావడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో సర్పంచ్‌ల నుండి వచ్చే గ్రామాల సమస్యలపై స్పందించి తీర్చే అధికారులే సమావేశానికి రాకుంటే సమస్యలు ఎలా తీరుతాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరో సమావేవానికి ప్రతి శాఖల అధికారులు తప్పకుండా హజరుకావాలని ఆదేశించారు. సమావేశానికి రాని అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ డీఈ శ్రీనివాస్, వైస్ ఎంపీపీ విఠల్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్రీకాంత్‌ల తో పాటు ఎంపీటీసీలు వివిధ శాఖల అధికారులు సర్పంచ్‌లు పాల్గొన్నారు.

నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండ

జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్





నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మెరుగైన వైద్యం కోసం కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బందులు పడే ప్రతి నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ అండగా ఉంటుందని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మనోహరాబాద్ మండలం కేంద్రంలోని జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తూప్రాన్ మనోహరాబాద్ మండలాలకు చెందిన సుమారు 20 మంది లబ్దిదారులకు రూ.6.12.500 ల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి నిరుపేదలకు సీఎం కేసీఆర్ ఆదుకుంటున్నట్టు తెలిపారు. ఇంకా ఎవరైనా కార్పోరేట్ ఆసుపత్రులలో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బదంలు పడుతుంటే వారు సీఎంఆర్‌ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యంజాల విఠల్‌రెడ్డి, నాయకులు పల్లపు రమేష్, ఆత్మా కమిటీ డైరెక్టర్ బంగడారు భిక్షపతి, నాయకులు బండి నరెందర్‌గౌడ్,. సుధాకర్, అశోక్, జయరాంలు, హరీష్‌గౌడ్, శైలెందర్‌లతో పాటు అధిక సంఖ్యలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్దిని ఆకాంక్షించే సీఎం కేసీఆర్‌కు సహకరించాలి

అభివృద్దిని కాంక్షించే ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా సీఎం కేసీఆర్‌కు సహకరించి ఆయన ఎన్నికను ఏకగ్రీవం చేసేవిదంగా ముందుకు రావాలని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత శేఖర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం మనోహరాబాద్ మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో చైర్‌పర్సన్ మాట్లాడుతూ గత యాభై ఏండ్లలో కూడా జరగని అభివృద్ధిని గజ్వేల్ నియోజక వర్గంలో కేవలం తొమ్మిది సంవత్సరాలలోనే సీఎం కేసీఆర్ చేసి చూపించారని పేర్కొనారు. గజ్వేల్ నియోజక వర్గం ఇప్పుడు దేశానికే రోల్ మాడల్‌గా తయారైందని పేర్కొన్నారు. అభివృద్దిని కాంక్షించే ప్రతి పార్టీలు ఈగోలను పక్కన బెట్టి సీఎం కేసీఆర్‌కు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ యంజాల విటలౌరెడ్డి, నాయకులు పల్లపు రమేష్, ఆత్మా కమిటీ డైరెక్టర్ బండారు భిక్షపతి, నాయకులు బండి నరెందర్‌గౌడ్, సుధాకర్, అశోక్, జయరాంలు, శైలెందర్, శర్ఫోద్దిన్, మహెందర్‌గౌడ్, సత్తిరెడ్డి, లక్ష్మన్ పాల్గొన్నారు.

ఎంపీ సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ నుంచి బీఆర్‌ఎస్‌లోకి చేరికలు



నవతెలంగాణ-నార్సింగి

మండల కేంద్రంలోని మిని ఫంక్షన్ హాల్‌లో ఎంపీ సమక్షంలో పెద్ద తాండా, చిన్న తాండా కు చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల యువకులు బీఆర్ ఎస్‌లోకి భారీగా చేరారు. ఈ సందర్భంగా ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు యువతను తప్పుదోవ పట్టిస్తున్నారని, యువకులు బీఆర్‌ఎస్ హయాంలో జరుగుతున్న అభివృద్ధి నీ చూడాలని అన్నారు. గత ప్రభుత్వాలు రాష్ట్ర అభివృధి కొరకు చేసింది ఏమి లేదని, కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు చూసి ఓర్వలేకనే ఇటు బీజేపీ అటు కాంగ్రెస్ లు కెసిఆర్ నీ వ్యతిరేకిస్తున్నారనీ అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నార్సింగి మండలానికి చేసింది ఏమి లేదని, కనీసం ఒక్క రోడ్డు కొరకు నిధులు మంజూరు చేయలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తన తండ్రి గతం లో చాలా అభివృధి కార్యక్రమాలు చేశారని చెప్పుకుంటున్నారని, ప్రజలు సత్యాన్ని గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సబిత రవీందర్, జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మైలారం బాబు, పెద్ద తాండా సర్పంచ్ చత్రియా నాయక్, పెద్ద తాండా గ్రామ అధ్యక్షుడు బాషా నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బిక్యా నాయక్, పార్టీ సీనియర్ నాయకుడు శ్రీపతి రావు,మాజీ టెలికాం బోర్డు సభ్యుడు రాజేష్, ఏఎంసి మాజీ ఛైర్మన్ రబ్బానీ, సోషల్ మీడియా అధ్యక్షుడు నవీన్, వార్డు సభ్యులు ఫరీద్, జమీర్, పార్టీ నాయకుడు రాజశేఖర్, ఎస్ఎంసి చెర్మన్ బాబర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ

సిద్దిపేట

ఆదివారం | సెప్టెంబరు 03 2023 | www.navatelangana.com

ఇప్పటికీ వైఎస్ఆర్ సంక్షేమ పథకాలే అమలు



నవతెలంగాణ-సిద్దిపేట

వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే ఇప్పటికి అమలవుతున్నాయని, సీఎం కేసీఆర్ ప్రభుత్వం ఏర్పాటు వల్ల తెలంగాణ ప్రజలకు ఒరిగిందేమీలేదని పీసీసీ సభ్యులు దారిపల్లి చంద్రం, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. శనివారం పట్టణంలో వైఎస్ఆర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల మద్దతుతో రెండుసార్లు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్ రెడ్డికే దక్కుతుందన్నారు. అలాంటి గొప్ప నాయకున్ని కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తొప్పెట శంకర్, గ్యదరి మధు, గయాసుద్దీన్, సుంచు రమేష్, రాషద్, రఘుపతి, నవాజ్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ15వ వార్డులో నడుస్తూ చెత్త ఏరివేద్దాం



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు, పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో చేపట్టిన నడుస్తూ చెత్త ఏరివేద్దాం కార్యక్రమము 15వ వార్డులో నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వైస్ చైర్మన్ జంగిటి కనకరాజు, స్థానిక వార్డు కౌన్సిలర్ పాతురి సులోచన - శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ కడవేరుగు రాజనర్సు మాట్లాడుతూ ఆరుబయట ప్రాంతాలలో చెత్తను వేయద్దని, చుట్టూ ఉండే పరిసర ప్రాంతాలను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉండే విదంగా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు,మాజీ కౌన్సిలర్, కో-అప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కరించాలంటూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిరసన దీక్ష



నవతెలంగాణ-కోహెడ

రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను పరిష్కరించాలని కోరుతూ ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు సనత్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన దీక్షను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 వేలతో మెగా డీఎస్సీని ప్రకటించాలని, ప్రయివేట్ విద్యకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలలో నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. ఇంటికో ఉద్యోగం ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చారన్నారు. ఇప్పటికైనా నిరుద్యోగులను గుర్తించి పూర్తిస్థాయి ఖాళీల నియామకానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ శివారెడ్డి, మండల అధ్యక్షుడు దూలం శ్రీనివాస్‌గౌడ్, నాయకులు రంజీత్‌రెడ్డి, దినేష్, రమేష్, ఆర్యన్, ఆదిత్య ప్రశాంత్, కార్తిక్, వివేక్, అంజి, సిద్దార్థ్, వినయ్, రాహుల్, విష్ణు, వంశీ, రాజేష్, అభిలాష్, శ్రీనివాస్, నిఖిల్, ప్రీతమ్, తదితరులు పాల్గొన్నారు.

చదువుతోనే సమసమాజ నిర్మాణం

- ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి





నవతెలంగాణ-కొండపాక

చదువుతోనే సమ సమాజ నిర్మాణం ఏర్పాటవుతుందని మంచిగా చదువుకొని పదిమంది చప్పట్లు కొట్టేస్థాయికి ఎదగాలని ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి విద్యార్థులకు సూచించారు. కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ఆవరణలో ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడా పోటీలు శనివారం ముగిసాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి జీవితంలో స్థిరపడాలన్నారు. మంచిగా చదువుకొని ప్రయోజకులుగా మారితే తల్లిదండ్రులకి గ్రామానికి గురువులకు గౌరవం ఏర్పడుతుందన్నారు ఓడిన వారికి గెలిపించిన వారు స్ఫూర్తిగా నిలవాలన్నారు. జీవితంలో సక్సెస్ కావాలంటే విద్యార్థి దశ నుంచి చక్కటి ప్రణాళికతో మంచిగా చదువుకోవాలన్నారు. నిత్యజీవితంలో క్రీడలు ఒక భాగం కావాలన్నారు. క్రీడలతో మానసిక శారీరక ఆరోగ్య ఏర్పడుతుందన్నారు. విద్యార్థి దశలో క్రీడలపై శ్రద్ధ చూపిస్తే రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా తయారవుతారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు తగిన ప్రోత్సాహం ఇస్తుందన్నారు. ఎమ్మెల్సీ నిధుల నుంచి ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాలకు 5 లక్షల చొప్పున అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు గ్రామ సర్పంచ్ పొల్కంపల్లి జయంతి నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంఈఓ పి శ్రీనివాస్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు అజీముద్దీన్, ఫైర్ ఆఫీసర్ సురేష్ ఎస్సై పుష్పరాజ్, పాఠశాల ఇన్చార్జి హెచ్ఎం బాలకిషన్, ఎస్ఎంసి చైర్మన్ ఐలయ్య, లైన్స్ క్లబ్ ప్రతినిధి అజయ్, పిఎస్ఆర్ సంస్థ చైర్మన్ నరేందర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు. గెలుపొందిన విద్యార్థులకు గజ్వేల్ లైన్స్ క్లబ్ వారు బహుమతులు అందజేశారు.

యూరియా కొరత లేదు

- జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్



నవతెలంగాణ-గజ్వేల్

జిల్లాలో యూరియా కోరుత లేదని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ తెలిపారు. శనివారం గజ్వేల్‌లోని ఫర్టిలైజర్స్ దుకాణాల గోడౌన్లలో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు. గజ్వేల్ రెక్ పాయింట్ ద్వారా వచ్చిన 1370 టన్నుల యూరియా ను జిల్లా లోని మండలాలకు సరఫరా చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో సాగైనా పంటల విస్తీర్ణంనకు అనుగుణంగా యూరియా సరఫరా చేయబడుతుందన్నారు. ఎవరైనా కృత్రిమ కొరతలు సృష్టించి అధిక ధరలకు విక్రహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు మొదటి విడతకు సరిపడు యూరియా మాత్రమే తీసుకుపోవాలి దొరకదని అపోహపడి ఇంట్లో నిల్వ చేయరాదన్నారు. విస్తీర్ణంకు అనుగుణంగా రోజు వారి సరఫరా చేస్తారు కావున రైతులు ఎవరు యూరియా కొరత అని అపోహ మాత్రమేనన్నారు.

ఇప్పటికైనా రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి

- 5న రిలే నిరాహారదీక్షలు ప్రారంభం
- 22న సడక్ బంద్ రహదారి దిగ్బంధం
- జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగల్ల పరమేశ్వర్



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ జేఏసీ శనివారం ఇచ్చిన విద్యాసంస్థల బందుకు స్పందించి రెవెన్యూ డివిజన్ యొక్క ప్రాధాన్యతను, ప్రజల ఆకాంక్షను విద్యార్థుల ద్వారా ప్రభుత్వానికి తెలియజేసినందుకు నాలుగు మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల ప్రతినిధులకు, యాజమాన్యాలకు జేఏసీ చైర్మన్ డాక్టర్ రామగళ్ల పరమేశ్వర్ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చేర్యాల మండల కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేర్యాల కేంద్రంగా నాలుగు మండలాలను కలిపి రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని, గత నాలుగు ఐదు సంవత్సరాల నుంచి నిరసన కార్యక్రమాలు, వినతిపత్రాలను గ్రామ పంచాయతీ తీర్మానాల కాపీలను ప్రభుత్వానికి అందించినప్పటికి ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ పెద్దలు వివక్షతో నిర్లక్ష్యంగా వ్యవహరించడం చాలా దురదృష్టకరమన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కాటారం, ఉమ్మడి మెదక్ జిల్లాలోని రామాయంపేట, తూప్రాన్ మండలాలను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించి చేర్యాలను ప్రకటించక పోవడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. రెవెన్యూ డివిజన్ విషయంలో ప్రజలు రాజకీయ పరమైన నిర్ణయం తీసుకోకముందే విపక్షాలకు రాజకీయ అంశంగా మారకముందే ప్రభుత్వం చేర్యాలను వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలన్నారు. ఉద్యమాన్ని మరింత ఉధృతం చేసే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5న రిలే నిరాహారదీక్షలు ప్రారంభిస్తున్నామని, 22న దుద్దెడ-జనగామ జాతీయ రహదారి దిగ్బంధం, సడక్ బంద్ ను ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కో చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, జేఏసీ నాయకులు ఆముదాల మల్లారెడ్డి, దాసరి కళావతి, అందె అశోక్, బొమ్మగోని అంజయ్య గౌడ్, గద్దల మహేందర్, రామడుగు బాల్ రాజు, చెట్టుకురి కమలాకర్, సుందరగిరి భాస్కర్, మంచాల చిరంజీవులు, తాడెం ప్రశాంత్, ఈరి భూమయ్య, బుట్టి సత్యనారాయణ, బిజ్జ రాము, చంద శ్రీకాంత్, మిట్టపల్లి నారాయణరెడ్డి, పబ్బోజు రాములు, ఆముదాల రంజిత్ రెడ్డి, రాళ్లబండి నాగరాజు, బండకింది అరుణ్ కుమార్,పుట్ట రాజు, తడక లింగం, కత్తుల భాస్కర్ రెడ్డి, కొంగరి వెంకట స్వామి, పెంబర్ల కనకయ్య, కర్రె నర్సింహులు, అతర్ అహ్మద్, చెట్టిపల్లి సత్తిరెడ్డి, పుట్ట రాజు,తాడెం వెంకట స్వామి, పోతుగంటి ప్రసాద్, మేడిపల్లి చందు,బండారి సిద్ధయ్య, శిగుళ్ల గణేష్, వినీత్, తదితరులు పాల్గొన్నారు.

ముత్యంరెడ్డి హయాంలోనే దుబ్బాక అభివృద్ధి

- తుక్కాపూర్ స్మృతి వనంలో స్వర్గీయ ముత్యం రెడ్డి 4వ వర్ధంతి
- ముత్యం రెడ్డి ఆశయాలను కొనసాగిస్తా.
- కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి.

నవతెలంగాణ-తొగుట

మాజీ మంత్రి స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి హయాంలోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజక వర్గ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. శనివారం తుక్కాపూర్ స్మృతి వనంలో స్వర్గీయ ముత్యం రెడ్డి 4వ వర్ధంతి సందర్భంగా స్మృతి వనంలో ముత్యం రెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీమంత్రి ముత్యంరెడ్డి అయంలోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి బాటలు పడ్డాయని, నేడు తెలంగాణ సాధించుకొన్న తర్వాత ఈ నియోజకవర్గం అభివృద్ధి కి ఆమడ దూరంలో నిలిచిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో దుబ్బాక (దొమ్మాట) నియోజకవర్గం అభివృద్ధిలో అగ్రస్థానంలో నిలిచిందని, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి అట్టడుగు స్థానంలో దిగజారి పోయిందన్నారు. 8 ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న ఆల్వాల బ్రిడ్జి నిర్మాణం చేయడం బీఆర్ఎస్ ప్రభుత్వం చేతకానితనమని ఆరోపించారు. అకాల వర్షాలకు రైతుల పంటలు దెబ్బ తింటే నాలుగు నెలలు గడిచినా పంట నష్టరిహారాన్ని ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చికొంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లతా నరేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆక్కం స్వామి, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు విజయ్, మండల అధ్యక్షుడు లింగాల కృష్ణ, ఎన్ఎస్యుఐ స్టేట్ సెక్రెటరీ రాచకొండ ప్రశాంత్, భూస నిరంజన్ రెడ్డి, ఎన్నం భూపాల్ రెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెరుకు విజయ్ రెడ్డి, కొండల్ రెడ్డి, బి.స్వామి,గొడుగు దామోదర్, నియోజకవర్గం లోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకు లు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన తహసీల్దార్



నవతెలంగాణ-మద్దూరు

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నేపథ్యంలో మండలంలోని లద్నూరు పోలింగ్ కేంద్రాన్ని తహశీల్దార్ అనంతరెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించి నూతన ఓటర్లను ఓటర్ జాబితాలో చేర్చాలని బిఎల్ఓలకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమేష్ అంగన్వాడీ టీచర్లు బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

గాలికుంటు వ్యాధి నివారణ మందుల పంపిణీ



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండలం లింగరాజు పల్లి గ్రామంలో పశువులన్నింటికీ గాలికుంటు నివారణ టీకాలు సామూహిక నట్టల నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక గ్రామ సర్పంచ్ మర్కంటి కేత కనుక రాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా ప్రశ్నలను కాపాడేందుకు గాలికుంటు నివారణ మందులను అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలిపారు. మనకు ఈ విధమైన అనారోగ్య సమస్యలు వస్తాయో అదే మాదిరిగా పశువులకు కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. కావున ప్రతిరోజు మన పశు వులను రైతులు గమనిస్తూ వాటికి జబ్బు లక్షణాలు అవుపిస్తే వెంటనే పశు వైద్య అధికారులను సంప్రదించాలని ఆమె అన్నదాతలను కోరారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది. రాజు, నర్సింలు ,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రసమయి బాలకిషన్‌ను కలిసిన కళాకారులు



నవతెలంగాణ-సిద్దిపేటరూరల్

కళాకారులకు పిఆర్సిని అమలు చేసినందుకు సిద్దిపేటకు చెందిన సాంస్కృతిక సారధి కళాకారులు, సాంస్కృతిక సారధి చైర్మన్ రసమయి బాలకిషన్‌ను మానకొండూరు క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ సాంస్కృతిక సారధి కళాకారులకు 30% పిఆర్సి అమలు చేసినందుకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ , ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపడం జరిగింది. కళాకారులు, వెంకటాపురం రవి, కొమ్ము రవీందర్, నీరటి రవీందర్, ఉన్నారు.

పంట నష్టాన్ని పరిశీలించిన వ్యవసాయ అధికారులు



నవతెలంగాణ-దౌల్తాబాద్

మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో శుక్రవారం రాత్రి నోటికి అందిన మొక్కజొన్న పంటను అడవిపందులు పూర్తిగా నష్టం చేశాయి. బాధిత రైతు సున్నపు బుచ్చయ్య శనివారం స్థానిక వ్యవసాయ అధికారులకు సమాచారం అందించాడు. వెంటనే వ్యవసాయ క్షేత్రస్థాయి అధికారి మెట్టు ప్రవీణ్ కుమార్ వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని నష్టపోయిన పంటను పరిశీలించి మొక్కజొన్న పంటను పంచానాబా చేసి నివేదికను జిల్లా కేంద్రానికి పంపించడం జరిగిందన్నారు.

ముదిరాజులకు వృత్తి నైపుణ్య పరీక్షలు



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామంలో ముదిరాజులకు వృత్తి నైపుణ్య పరీక్షలు నిర్వహించినట్లు ముదిరాజ్ మహాసభ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి సాగర్ ముదిరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని ఆయన అన్నారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ఎమ్మెల్సీ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు బండ ప్రకాష్ ముదిరాజ్ ప్రత్యేక చొరవ వల్ల ప్రభుత్వం ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ ఏ డి మల్లేశం,లింగాపూర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రాజు ప్రధాన కార్యదర్శి మల్లేశం,ముదిరాజులు పాల్గొన్నారు

9న జాతీయ లోక్‌అదాలత్

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. రఘురాం



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర న్యాయ సేవా సంస్థ ఆదేశాల మేరకు సిద్దిపేట జిల్లా న్యాయసేవాధికార సంస్థ కోర్టు కాంప్లెక్స్ లో ప్రీ లోక్ అదాలత్ ను నిర్వహిస్తున్నామని, 9న జాతీయ లోక్ అదాలత్ ఉంటుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డా. టి. రఘురాం అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రి లోక్ అదాలత్ అంటే 2 నుంచి క్రిమినల్, సివిల్ కేసులు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ప్రతిరోజూ లోక్ అదాలత్ ఉంటుందని తెలిపారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి, పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, న్యాయవాదులకు జాతీయ లోక్ అదాలత్ ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పస్ట అడిషనల్ డిస్టిక్ జడ్జి ఎమ్. భవాని, ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్. స్వాతి రెడ్డి, అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి మిలింద్ కాంబ్లే, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి చందన, కుమారి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రావణి యాదవ్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జనార్ధన్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకట్ లింగం, అసిస్టెంట్ ప్రాసిక్యూటర్స్ రూప, సుప్రియ, తిరుపతి, బాలయ్య, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సురేందర్ రెడ్డి , సీ.ఐ, .ఎస్.ఐ, లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఎల్. మధుసూదన్ రెడ్డి, ఏ. ప్రశాంతి, ఏ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

గుర్తించకుంటే కేసీఆర్ ప్రభుత్వంపై యుద్ధమే

- ముదిరాజులకు అసెంబ్లీ సీట్లు కేటాయించాలి
- రాష్ట్ర మాజీ సైనికుల ఫెడరేషన్ చైర్మన్ మాచర్ల బిక్షపతి



నవతెలంగాణ-కొమురవెల్లి

రాష్ట్రంలో ముదిరాజులను గుర్తించకుంటే కేసీఆర్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటిస్తామని రాష్ట్ర మాజీ సైనికుల ఫెడరేషన్ చైర్మన్ డాక్టర్ మాచర్ల బిక్షపతి అన్నారు. శనివారం ఆయన మండలంలోని కొమురవెల్లి, అయినాపూర్, తపస్ పల్లి, గురువన్న పేట ముదిరాజు సంఘా నాయకులను కలిశారు. ఈ సందర్భంగా తపస్ పల్లిలో మత్స్య కార్మిక సంఘం జిల్లా డైరెక్టర్ తేలు ఇస్తారితో కలిసి మాట్లాడుతూ రాష్ట్రంలో 62 లక్షల మంది ముదిరాజులు ఉంటే ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా కేటాయించని కేసీఆర్ ప్రభుత్వం వచ్చే ఎన్నికల్లో ఓట్లు ఎట్లా అడుగుతారని ప్రశ్నించారు. రాజ్యాంగబద్ధంగా తమకు రావలసిన సీట్లను తమకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ముదిరాజులను ఓట్ల కోసమే వాడుకుంటున్నారని, ఇప్పటికైనా రాష్ట్రంలో ముదిరాజుల జనాభా ప్రకారం అసెంబ్లీ సీట్లు కేటాయించకుంటే కెసిఆర్ ప్రభుత్వం పై ముదిరాజులు యుద్ధం ప్రకటిస్తారని తెలిపారు. కేసీఆర్ అధికారాన్ని తొలగించే బాధ్యత ముదిరాజులే తీసుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో అయినా పూర్ మత్స్య సంఘం అధ్యక్షులు పాశం రమేష్ , ఉపాధ్యక్షులు మల్లం బాలయ్య, నాయకులు దండు నరసింహులు, తేలు బాలయ్య, ఉల్లంపల్లి సాయిలు, తేలు పెద్దిరాజు, మల్లం నరసింహులు, అన్నే బోయిన నరసింహులు పాశం చంద్రయ్య, ఏల ప్రవీణ్, ఈగ యాదయ్య, కంకణాల కనకరాజు, కంకణాల నర్సింలు, మల్కనీ రాజు, ఆర్ఎంపి కనకయ్య, పలు గ్రామాల సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగ, ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలి

- తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి



నవతెలంగాణ-నంగునూరు

ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట ఆశానిపాతంగా తయారైన నూతన పెన్షన్ విధానం సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీరకాయల తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం నంగునూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తపస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బీరకాయల తిరుపతి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుతం నిర్వహిస్తున్న బదిలీలు, పదోన్నతులను ఎలాంటి అవకతవకలు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని, ప్రమోషన్లలో ఉపాధ్యాయులకు నాట్ విల్లింగ్ ఆప్షన్ అవకాశం కల్పించాలని కోరారు. తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంగ నర్సిరెడ్డి మాట్లాడుతూ తక్షణమే పీఆర్సీ కమిటీని నియమించాలని, ఉద్యోగ ఉపాధ్యాయులకు ఐ.ఆర్ ప్రకటించాలని, 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఊడెం రఘువర్ధన్ రెడ్డి, సిద్దిపేట జిల్లా తపస్ ఉపాధ్యక్షుడు గడీల శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి కత్తుల రాంరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవర్ధన్, రాజేశ్వర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ,చంద్రకాంత్, ముంద్రాతి రాములు, రాంగోపాల్ రెడ్డి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్స్ కు సెయింట్ మేరీస్ విద్యార్థి ఎంపిక







నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

విద్యార్థులం చదువుతోపాటు ఆటల్లో రాణించినప్పుడే ఉన్నత శిఖరాలు అవరోధిస్తారని ప్రజ్ఞాపూర్ సెయింట్ మేరీస్ విద్యానికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ విజయపాల్ రెడ్డి అన్నారు. శనివారం 5వ తరగతి విద్యార్థి స్పోర్ట్స్ స్కూల్‌కు ఎంపిక కావడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెయింట్ మేరీస్ పాఠశాల విద్యార్థులకు ఓ మంచి ప్లాట్‌ఫారం రెడీ చేసిందన్నారు. ఇక్కడ చదివిన విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లో ఉన్నతస్థాయిలో ఉన్నారన్నారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు సెయింట్ మేరీస్ విద్యానికేతన్ సీబీఎస్ఈ విద్యార్థి పీ వర్షిత్ ఐదవ తరగతి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని పాఠశాల కరస్పాండెంట్ గోపు ఇన్నారెడ్డి, ప్రిన్సిపల్ విజయపాల్ రెడ్డి,యాదవ రెడ్డి, అభినందించారు.

విద్యార్థుల నైపుణ్యత వెలికి తీయడంలో సేయింట్ మేరీ దిట్ట

రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కి గజ్వేల్ మండలం పీడ్ చెడ్ గ్రామానికి చెందిన పంగ వర్షిత్ ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఎందరో మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి వారి నైపుణ్యతను సమాజానికి తెలియజేసేదే సెంట్ మేరీ పాఠశాల అన్నారు. ఈ సందర్భంగా తండ్రి రామస్వామితో పాటు విద్యార్థి వర్షిత్‌ని అభినందించారు.

-సునీత., మండల ఎడ్యుకేషినల్ అధికారి.

సిద్దిపేట వాసవీ క్లబ్స్ సేవలు అభినందనీయం

- వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మానపల్లి రామారావు



నవతెలంగాణ-సిద్దిపేట

సిద్దిపేట వాసవి క్లబ్ , వనిత క్లబ్, యూత్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని వాసవీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మానపల్లి రామారావు అన్నారు. కేసి గుప్తా జయంతి సందర్భంగా ఆయన విగ్రహంకు పూల మాల వేసి, నివాళులు అర్పించారు. క్లబ్స్ గవర్నర్ అధికార పర్యటన సందర్భంగా గో సేవ, క్యాస బాలయ్య ఆర్థిక సహాయంతో కుట్టుమిషన్ పంపిణీ, ఉప్పల రాజు సహకారంతో నిరుపేద వధువు లాస్య వివాహ నిమిత్తం పుస్తె మట్టెలు బహూకరన, తోడుపునూరి కృష్ణవేణి రమేష్ సహకారంతో పదిమంది నిరుపేదలకు 10 కిలోల బియ్యం చొప్పున పంపిణీ, హనుమాన్ టెంపుల్ కు వాటర్ ట్యాంక్ యాద శ్రీనివాస్ సహకారంతో పదిమందికి రూ 300 చొప్పున 3000 రూపాయలు పంపిణీ, లలితా శానిటరీ సహకారంతో అభయ జ్యోతి మానసిక వికలాంగుల పాఠశాల లో వాటర్ ట్యాంకు బహుకరించడం, నిరుపేద మహిళలకు ఐత శ్రీనివాస్ సహకారంతో చీరలు అందజేత, గొడుగులు పంపిణీ, వాసవి వనిత క్లబ్ సభ్యుల సహకారంతో కుంకుమ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట వాసవి క్లబ్స్ 350 రకాల సేవ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఉపాధ్యక్షులు గంప శ్రీనివాస్, క్యాబినెట్ ట్రెజరర్ రాయకం టి రాయేశ్వరరావు, రీజన్ చైర్మన్ పుల్లూరు శివకుమార్, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గంప కృష్ణమూర్తి ,యాదశ్రీనివాస్ , జోన్ చైర్మన్ సోమ వనజ శివకుమార్, రీజియన్ సెక్రెటరీ మాంకాల శ్రీనివాస్, మూడు క్లబ్బుల అధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్, తోడుపులూరి కృష్ణవేణి, అర్వపల్లి హరికిరణ్, చకిలం రవి, కొమురవెల్లి కల్పన, చొక్కారపు శ్రీధర్ , బురుగు వేణు, తిమ్మిశెట్టి విజయలక్ష్మి, అయితశంకర్, పుల్లూరి శశాంక్ ,ఇంగువ అమర్నాథ్, రేపాక శ్రీనివాస్, జైన సత్యం, పోశెట్టి ప్రసాద్, బుక్క శివ ం , మరియాల వీరేశం, సిహెచ్ సరోజ, సిహెచ్ వినోద, గట్టు రవీందర్ , బుచ్చయ్య, కూర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అరటి తోటలు రైతుకు ఆర్థిక వరం

- తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి



నవతెలంగాణ-గజ్వేల్, నంగునూరు

అరటి తోటలు రైతుకు ఆర్థికపరమైన లాభాలు ఇస్తున్నాయని తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. గజ్వేల్ మండలం అక్కారం గ్రామ పంచాయతీ పరిధిలో లక్ష్మణ్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో పామాయిల్, అరటి తోటను పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా స్థాయి ఉద్యానవన అధికారులు, రైతుల బృందం. అనంతరం ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సును వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా వ్యవసాయ అధికారులతో కలిసి రైతులతో కలిసి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారన్నారు. వ్యవసాయ రంగంలో రైతులందరూ ఒకే పంటను వేయకుండా పంట మార్పిడి చేయాలన్నారు. తద్వారా అధిక లాభాలు గడించవచ్చన్నారు దానికి ఉదాహరణగాని గజ్వేల్ మండలంలోని అక్కారం గ్రామంలో లక్ష్మణ్ రైతు పామాయిల్ తోటను సాగు చేసి అంతర్ పంటగా అరటి తోటను వేసి అధిక లాభాలు గడిస్తున్నారన్నారు. సిద్దిపేట జిల్లాలో దాదాపు 16 ఎకరాలలో పామాయిల్ తోటలు ఉన్నాయన్నారు. రైతులకు 24 గంటలకు ఉచిత కరెంటు ఇస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సునీత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శివప్రసాద్, ఆయిల్ ఫామ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోమిరెడ్డి. ఆయిల్ ఫామ్ జాయింట్ డైరెక్టర్ చంద్రమోహన్ రెడ్డి, నెట్ ఆఫర్ సౌత్ ఇండియా ఆగ్రోవామిట్ సుబ్బారావు, ఆల్పాం కార్పొరేషన్ కరస్పాండెంట్ రాజశేఖర్ రెడ్డి, ఆయిల్ పంప్ సిద్దిపేట నియోజకవర్గ సంక్షేమ డైరెక్టర్ నాగేందర్, నంగునూరు పిఏసిఎస్ చైర్మన్ రమేష్ గౌడ్, రైతు నంగునూరు మండల అధ్యక్షుడు కిష్టారెడ్డి, నంగునూరు మండల సర్పంచులు రైతులు వ్యవసాయ ఉద్యానవన శాఖ ఆయిల్ పేట అధికారులు తదితరులు ఉన్నారు.

ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి



నవతెలంగాణ-మర్కుక్

సమాజంలో ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాద రహిత సమాజం నిర్మించాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అనే ఉద్దేశంతో గజ్వేల్ లోని సిఎం క్యాంపు కార్యాలయంలో సిఎం కెసిఆర్, మంత్రి తన్నీరు హరీ రావు, సహకారంతో తెలంగాణ రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా ఇస్తున్న డ్రైవింగ్ లైసెన్స్ బుకింగ్ పత్రాలను మర్కుక్ ఎంపీపీ తాండ పాండు గౌడ్, జెడ్పిటిసి మంగమ్మ రాంచంద్రం యాదవ్ లు దరఖాస్తుదారులకు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయటం చట్టరీత్యా నేరమని, ఆ జాగ్రత్త వల్ల వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. సరైన అవగాహన లేకుండా వాహనాలు నడిపితే మనతో పాటు ఎదుట వారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసిన వారం అవుతామన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ తీసుకోవాల సూచించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పాతూరు గ్రామాధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్,బీఆర్ఎస్ నాయకులు అహ్మద్, భాస్కర్, శ్రీనివాస్, సుధాకర్ తదితరులున్నారు.

నాలుగో స్థానంలో హుస్నాబాద్ ఆర్టీసీ

- హర్షం వ్యక్తం చేసిన ఉద్యోగులు




నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

రాఖీ పండుగ సందర్భంగా హుస్నాబాద్ డిపో అత్యధిక ఆదాయం రూ .12,74,938 తీసుకువచ్చి రాష్ట్రంలో నాలుగో స్థానంలో నిలవడంతో శనివారం హుస్నాబాద్ ఆర్టీసీ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆర్టీసీ బస్సులలో 31793 మంది ప్రయాణికులను వారి వారి గమ్య స్థానాలకు చేర్చి రాష్ట్ర వ్యాప్తంగా నాలుగవ స్థానం నిలిచిందన్నారు. కరీంనగర్ రీజియన్ లో రెండవ స్థానంలో హుస్నాబాద్ నిలిచిందన్నారు. హుస్నాబాద్ ఆర్టీసీ ఉద్యోగుల కృషికి ఆర్టీసీ ఎండి స్వయంగా ఫోన్ చేసి డిపో సిబ్బంది అందరికి అభినందనలు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ఇక ముందు కూడా అత్యధిక ఓఆర్ తీసుకువచ్చి డిపోను లాభాల బాటలో తీసుకురావాలని కోరారు.

ఎన్నికల చౌరస్తాలు













- గజ్వేల్‌లోని చౌరస్తాలు ప్రచార కూడళ్లుగా ప్రసిద్ధి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ పట్టణంలో ప్రధాన కూడళ్లను ఎన్నికల చౌరస్తాలుగా పిలుస్తారు. 2023 ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గజ్వేల్ పట్టణంలో 40 సంవత్సరాలకుపైగా ఎన్నికల చౌరస్తాలుగా గుర్తింపు పొందాయి. 2011 వరకు మేజర్ గ్రామ పంచాయతీ పంచాయతీగా ఉన్న గజ్వేల్ 2012లో మున్సిపల్ గా మారింది. దీని ద్వారా మరింత గుర్తింపు పొందింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ గజ్వేల్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయడంతో మరింత ప్రాధాన్యత సంచరించుకున్నాయి. ఎన్నికల సమయంలో రాజకీయ పార్టీలు ఈ చౌరస్తాల చిరునామాలను వారి వారి కరపత్రాలు, బ్యానర్లు ఏర్పాటు చేసుకున్నప్పుడు ఈ చౌరస్తాల పేర్లు అందులో పొందుపరుస్తారు. గత 40 సంవత్సరాలు పైగా గజ్వేల్ పట్టణ నడిబొడ్డున ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇందిరాపార్క్ చౌరస్తాగా అనేక కార్యక్రమాలు ఇక్కడ నిర్వహిస్తారు. ఎన్నికల సమయంలో ప్రచార సభలు సమావేశాలు నిర్వహించుకుంటారు. అంతేకాకుండా మిగతా రోజుల్లో కూడా ఈ చౌరస్తాలకు మంచి ప్రాధాన్యత ఉంటుంది. ఆ తర్వాత క్రమంలో అంబేద్కర్ చౌరస్తా ఏర్పడి పాపులర్ అయింది. ఇక్కడ రాజకీయ నాయకులు సభలు సమావేశాలు నిర్వహించుకుంటారు. అంతేకాకుండా నిరసన కార్యక్రమాలు కూడా చేపడతారు. తెలంగాణ రాష్ట్రం సమితి పార్టీ ఏర్పడిన తర్వాత తొలిసారిగా గజ్వేల్ లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని స్థానిక బస్టాండ్ వద్ద ఏర్పాటు చేశారు. ఇక్కడ ప్రయాణికులకు, పాదాచారులకు ప్రముఖంగా ఎక్కడున్నారు అని అడుగుతే ఈ విగ్రహాన్ని సూచిక ప్రాయంగా సమాచారం ఇస్తారు. 2014, 2018 ఎన్నికల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని విగ్రహాలకు పూలమాల వేశారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తారు. ఇతర పార్టీల నాయకులు కూడా ముందుగా పూలమాలలు వేసి స్థానికంగా ప్రచారం ప్రారంభిస్తారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఏర్పాటుచేసిన వివేకానంద విగ్రహం ఏర్పాటు చేసిన తర్వాత ఇక్కడ కూడా అనేక కార్యక్రమాలను ప్రజాసంఘాలు రాజకీయ పక్షాలు ర్యాలీలు నిర్వహించి ఫలానా వివేకానంద విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించామని సమావేశాలు నిర్వహించామని రాజకీయ పక్షాలు వివరిస్తాయి. ప్రధానంగా గజ్వేల్ పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం ముఖద్వారం వద్ద ఏర్పాటు చేయడం వల్ల అనేక కార్యక్రమాలకు ముందుగానే ఈ విగ్రహం కనిపిస్తుంది. ఆ తర్వాత గాంధీ విగ్రహం ఉంటుంది. కోర్టు ముందు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అదేవిధంగా తూప్రాన్, చేగుంటకు వెళ్లే సర్కిల్లో బాబు జగజీవన్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ వైపు నుండి వచ్చే ప్రజలకు ముఖద్వారం వద్ద బాబు జగజీవన్ రావు విగ్రహం కనిపిస్తుంది. ప్రధాన చౌరస్తాగా మారింది. బసవేశ్వర విగ్రహం సైతం ప్రముఖంగా స్థానిక ప్రజలు చెప్పుకుంటారు. అనేక కార్యక్రమాలు నిర్వహించి నివాళులర్పిస్తారు. ఇలా ఇవన్నీ ఎన్నికలు కూడలిగా మారాయి.

ముఖ్యమంత్రిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- మంత్రి హరీశ్‌రావుకు తీర్మానం అందించిన కుల సంఘాలు



నవతెలంగాణ- గజ్వేల్

సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావును భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణం చెందిన ఆరెకటిక సంఘం, గౌడ సంఘం నాయకులు కలిసిన సందర్భంలో మంత్రి పేర్కొన్నారు. అన్ని సామాజిక వర్గాలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేసినట్లు ఆయన గుర్తు చేశారు. గజ్వేల్ నియోజకవర్గకి ప్రాతినిధ్యం వహిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన మిషన్ భగీరథ మిషన్ కాకతీయ రైతుబంధు రైతు బీమా సంక్షేమ పథకాలే ఆసరా పింఛన్లు వివిధ వర్గాల ఆత్మగౌరవ భవనాలు రోడ్లు హరితహారం అది ఇది అని కాకుండా ప్రతిరంగంలో గజ్వేల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ ఇక్కడే నుండే పోటీ చేస్తున్నారని లక్ష మెజార్టీ సాధించేందుకు మా వంతు కృషి చేస్తామని మంత్రి హరీష్ రావు కి ఆరెకటిక సంగం గౌడ సంఘం కళ్యాణ్ కార్ నర్సింగరావు, గజ్వేల్ ఎల్లమ్మ గుడి కాడ ప్రత్యేక పూజలు చేసి బిఆర్ఎస్ పార్టీకే ఓట్లు వేస్తామని ఏకగ్రీవ తీర్మాన కాపీని మంత్రి హరీష్ రావు గజ్వేల్ ప్రత్యేక ఆఫీసర్ ముత్యం రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి కార్యక్రమంలో రమేష్, జమాల్పూర్ విట్టల్ కళ్యాణ్ కార్ శ్రీనివాస్ జమాల్పూర్ శ్రీనివాస్ జమాల్పూర్ సోను గజ్వేల్ రమేష్ లింగం రాజా గౌడ్, పంజాల గణేష్ గౌడ్ జంగం రమేష్ గౌడ్ ,నక్క రేగొండ ,నాగరాజు గౌడ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

యోగ సాధన.. అద్భుత ఆరోగ్య భాగ్యం

- స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం



నవతెలంగాణ-సిద్దిపేట

యోగ సాధన అద్భుత ఆరోగ్య భాగ్యమని స్పోర్ట్స్ క్లబ్ కన్వీనర్ పాల సాయిరాం అన్నారు. సిదిపేట జిల్లా యోగాసనా స్పోర్ట్స్ సోషల్ ఆధ్వర్యంలో చంద్రమౌళి గార్డెన్ లో శనివారం జిల్లా యోగాసనా పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా నలుమూలల నుంచి వివిధ విభాగాల్లో సాధకులు పోటీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో క్రీడల అభివృద్ధికి మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు. పాఠశాలలకు క్రీడా సామాగ్రి పంపిణీ చేశారని, క్రీడా ప్రాంగణాల్లో వివిధ రకాల క్రీడల్లో యువతీ యువకులు సాధన చేయడం సంతోషాన్ని కలిగిస్తుందని అన్నారు. యోగ విద్యా ద్వారా మానసిక , శారీరక దృఢత్వాన్ని సంతరించుకోవడంతో పాటు ఉన్నత చదువుల్లో, ఉద్యోగాల్లో ప్రత్యేక రిజర్వేషన్లు సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ పోటీల్లో పాల్గొనడం ద్వారా విజేతలుగా నిలిచి రాష్ట్ర , జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం కలుగుతుందని, పోటీలను చూడడం ద్వారా మెలకువలను తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర యోగ అధ్యయన మండలి సభ్యులు, యోగ గురువు, జాతీయ అవార్డు గ్రహీత తోట సతీష్ మాట్లాడుతూ దశాబ్ద కాలం నుంచి చేస్తున్న కృషి వల్లనే పోటీల్లో వందలాదిమంది పాల్గొంటున్నారని తెలిపారు. పోటీలను సద్వినియోగం చేసుకోవాలని, అద్భుతంగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యాస మహర్షి యోగ సొసైటీ అధ్యక్షులు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ డాక్టర్ అరవింద్, చీఫ్ పాటర్న్ చిప్ప ప్రభాకర్, యోగ గురువులు తోట సంధ్య, బసవ రాజు రాజ్ కుమార్, గంగాపురం శ్రీనివాస్, సాయి, వ్యాయామ ఉపాధ్యాయులు రాధిక, కవిత, స్వప్న, విజయ్, 220 మంది క్రీడాకారులు పాల్గొన్నారు.

దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళి











నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సేవలు మరువలేనివని వైఎస్సార్ తెలంగాణ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మేదిని రామలింగారెడ్డి అన్నారు. శనివారం వైఎస్సార్ 14 వర్ధంతి సందర్భంగా ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పక్కన ఉన్న వైయస్సార్ విగ్రహానికి పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామలింగారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు వైయస్సార్ ను మరువరని పేర్కొన్నారు. నిరుపేదల ఆశాజ్యోతి పేదల పెన్నిధి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆత్మకు శాంతి కలగాలన్నారు. వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించి వారిని స్మరించుకోవడం జరిగిందని అన్నారు. ఆయన మార్గదర్శకాలు నేడు తెలంగాణలో అమలయితున్నాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి నాగరాజు, ములుగు మండల వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షుడు గామిడి నరేందర్ రెడ్డి,గజ్వేల్ మండల అధ్యక్షులు ఐలయ్య,కుద్దూస్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-నంగునూరు

స్వర్గీయ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 14వ వర్ధంతి వేడుకలు నంగునూరు, మగ్దుంపూర్ గ్రామాల్లో శనివారం నిర్వహించారు. నంగునూరులో వైస్సార్ చిత్రపటానికి, మగ్దుంపూర్ వైస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.వైఎస్సార్ మండల కన్వీనర్ ఎం.డీ.ఇమ్రాన్, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి నర్సింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భౌతికంగా 14 సంవత్సరాల క్రితం మన మధ్య నుండి దూరమైన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఆయన అందించిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు సజీవంగా ఉన్నాయని తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం, ఆరోగ్యశ్రీ, 104, 108, ఫీజు రియంబర్స్మెంట్, ఉచిత విద్యుత్, సాగునీరు అందించేందుకు జలయజ్ఞం ద్వారా నిర్మించిన ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇలా చెప్పుకుంటూ పోతే అనేక కార్యక్రమాలు నిర్వహించిన ఘనత వైస్సార్ కే దక్కిందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కట్కూరి నారాయణరెడ్డి, బోజు రాములు, బడె అశోక్, గోనెపల్లి శ్రీనివాస్ గౌడ్, బడుగు సదానందం, పాలెపు కనకయ్య గౌడ్, అభినవ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

నిరంతరం ప్రజల శ్రేయస్ కోసం పనిచేసి ప్రజల గుండెల్లో నిలిచిన మహా నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ కొనియాడారు. శనివారం హుస్నాబాద్ లోని అంబేద్కర్ చౌరస్తాలో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంత ప్రజల కోసం గండిపల్లె, గౌరవెల్లి ప్రాజెక్టు కోసం బొమ్మ వెంకన్న, వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో కృషి చేశాడన్నారు. రైతు రుణమాఫీ, ఉచిత కరెంటు, ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చి బడుగు బలహీన వర్గాలకు అట్టడుగు పేద వర్గాలకు అండగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, టిపిసిసి మెంబర్ కేడం లింగమూర్తి, మండల అధ్యక్షులు బంక చందు, భీమదేవరపల్లి మండల అధ్యక్షులుచిట్టంపల్లి ఐలయ్య, చల్ల మల్లారెడ్డి ,బీసీ సెల్ పోతుగంటి బాలయ్య, ఎస్టీ సెల్ ఉమ్మడి జిల్లా మాజీ కన్వీనర్ వెన్నరాజు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 14 వ వర్ధంతిని పురస్కరించుకుని శనివారం చేర్యాల మండల కేంద్రంలోని పాత బస్ స్టాండ్ వద్ద చేర్యాల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు మంచాల చిరంజీవులు, సీనియర్ నాయకులు ఉడుముల భాస్కర్ రెడ్డి,తుమ్మలపల్లి సంజీవులు,ముస్త్యాల యాదగిరి, కౌన్సిలర్లు చెవిటి లింగం, సందుల సురేష్, మాజీ జెడ్పిటిసి కొమ్ము నరసింగరావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె రమేష్ గౌడ్, ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, కూరపాటి మధుసూదన్,కాటం శ్రీనివాస్, తుమ్మలపల్లి శ్రీనివాస్, ఎండి కాజా, భూమి గారి జనార్ధన్, దాసరి శ్రీకాంత్, అంబాల బుచ్చు రాములు గౌడ్, పిల్లి నవీన్, చింతల మల్లేశం, కూరెల్ల యాదగిరి గౌడ్, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

ముఖ్యమంత్రి హయాంలో ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి దిక్సూచిగా పనిచేసి..నీరుపెదలకు సంతృప్తి స్థాయిలో సంక్షేమ పథకాల ఫలాలందించిన మహానీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ పార్టీ నాయకులు కొనియాడారు.శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. నాయకులు రత్నాకర్ రెడ్డి,శ్రావణ్,శ్రీనివాస్ రెడ్డి,మల్లేశం, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గద్దర్, సాయిచంద్ సంస్మరణ సభను విజయవంతం చేయాలి

- జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో ఆర్డనేటర్ ర్యాకం శ్రీరాములు



నవతెలంగాణ-రాయపోల్

దళిత బహుజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే పీడిత ప్రజల గొంతుక ప్రజా యుద్ధ నౌక గద్దర్, ప్రజా గాయకులు సాయి చందుల సంస్మరణ సభను విజయవంతం చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర కో ఆర్డనేటర్ ర్యాకం శ్రీరాములు అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రం అంబేడ్కర్ చౌరస్తాలో విలేకరులతో వారు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్, ప్రజా గాయకులు సాయి చందు జీవితమంతా అణగారిన పీడిత ప్రజల కోసం పోరాటం చేస్తూ... ప్రజలను చైతన్యం చేస్తూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా... తమ జీవితాలను త్యాగం చేశారని తెలిపారు. నేటి సమాజానికి వారి జీవితాలు స్ఫూర్తిదాయకమన్నారు. గద్దర్, సాయిచంద్ ఇద్దరు స్ఫూర్తిగా నేటితరం చైతన్యవంతం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. దళిత బహుజన, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 3 వ తేదీన ఆదివారం దుబ్బాక పట్టణం బాలాజీ ఫంక్షన్ హాల్ లో గద్దర్, సాయి చందుల సంస్మరణ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా గద్దర్ కూతురు గుమ్మడి వెన్నెల, సాయిచంద్ సతీమణి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్పర్సన్ రజిని సాయిచంద్, మాల జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందాల భాస్కర్, కవి గాయకులు మిట్టపల్లి సురేందర్, ఎపూరి సోమన్న, శరత్ చంద్ర తదితరులు హాజరవుతున్నారు. కావున ప్రజాయుద్ధ నౌక గద్దర్, ప్రజా కళాకారులు సాయిచంద్ ల సంస్మరణ సభకు కవులు, కళాకారులు, మేధావులు,ప్రజా సంఘాలు, ప్రజాస్వామ్యవాదలు, ఉపాధ్యాయులు, విద్యావంతులు, యువకులు అధిక సంఖ్యలో హాజరై ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షులు బండారు దేవేందర్, ముంగిస్ పల్లి సర్పంచ్ స్వామి, తెలంగాణ మాల మహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి తాడెం కృష్ణ, రమేష్, స్వామి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు పత్తి పంటపై జాగ్రత్తలు చేపట్టాలి


- గులాబి రంగు పురుగు నివారణకు సస్యరక్షణ చర్యలు చెపట్టాలి
- ప్రత్తి పంట పరిశీలన చేసి రైతులకు ఉచితంగా లింగాకర్షక బట్టల పంపిణి చేయడం



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని తిగుల్ గ్రామంలో జాగృతి ప్రాజెక్టు లో భాగంగా యల్డిసి (ఎల్ సి డి), బేయర్ క్రాఫ్ సైన్స్, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పత్తికి సోకే గులాబి రంగు పురుగు తెగులు నివారణ, యాజమాన్య ం పద్ధతుల గురించి శనివారం రైతులకు వివరించారు. పత్తి పంటలను గమనించడం జరిగింది. ముఖ్యాతిధిగా ఇందులో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్ మాట్లాడుతూ ఈ సమయంలో గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉన్నదని రైతులు విత్తిన 45 రోజుల నుండి గులాబి రంగు పురుగు ఉనికిని గమనించడానికి లింగాకర్షక బుట్టలు అమర్చి వరుసగా 3 రోజులు బుట్టలలో 8 తల్లిరెక్కల పురుగులు పడడం గమనించిన లేదా 10% శాతం గుడ్డి పూలు లేదా 10% శాతం పురుగు ఆశించిన కాయలు గమనించిన వెంటనె సస్యరక్షణ చర్యలు చేపట్టాలి మరియు గుడ్డి పూలు ఎప్పటికప్పుడు ఏరి నాశనం చేయాలి అని తెలిపారు. మందులు ఉదయం పూట 10 గం లోపు గాని సాయత్రం 7 గం లోపు గాని పిచికారీ చెయ్యాలని చూసించారు. గులాబీ రంగు పురుగు నివారనకు ప్రొఫెనోఫాస్ 2 మి.లీ లేదా క్లోరోపైరిఫాస్ 2.5 మి.లీ లేదా ఇమామెక్టిన్ బెంజోఏట్ 0.5 గ్రా లేదా స్పైనోసాడ్ 0.3 మి.లీ లేదా క్వినాలోఫాస్ 2 మి.లీ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని చూచించారు పంట చివరి దశలో క్లోరోపైరిఫాస్ మరియు సైపర్ మెత్రిన్ 2 మిల్లి లేదా ప్రొఫెనోఫాస్ మరియు సైపర్ మెత్రిన్ 2 మిలీ లీటరు నీటికి కలిపి కొట్టాలని చూచించారు. బేయర్ క్రాఫ్ సైన్స్ కంపెనీ రీజనల్ మేనేజర్ వి. రాజశేఖర్ గారు మాట్లాడుతూ ప్రత్తి పంటను జనవరి తరువాత ఎట్టి పరిస్థితుల్లోనూ చేను లో ఉంచు కూడదు అని,పంటకు నీరు, ఎరువులు పెట్టి పంట కాలాన్ని పొడిగించకూడదని చెప్పారు మరియు ఎండాకాలం లో లోతు ధుక్కులు ద్వారా పురుగు ను నాశనం చెయ్యాలని చెప్పారు. లింగాకర్షక బుట్టలు పెట్టుకొని సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టి పంటలో గులాబి రంగు పురుగును నివారిం చుకొని మంచి నాణ్యమైన ప్రత్తి తీసుకోవాలని చూసించారు. ఎల్డిసి కంపెనీ ప్రతినిధి చిట్టిమల్లి అఖిలేష్ మాట్లాడుతూ పత్తి నాణ్యత కాపాడుకొని మంచి దిగుబడి పొందాలని చెప్పారు, ప్రత్తి రైతులకు పోయిన సంవత్సరం నుండి ప్రత్తి లో వచ్చు గులాబీ రంగు పురుగు నివారణకు లింగాల కర్షక బుట్టలను పంపిణీ చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా వచ్చిన పత్తి రైతులకు ఉచితంగా లింగాకర్షక బుట్టలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వసంత రావు గారు, బేయర్ క్రాఫ్ సైన్స్ తెలంగాణ మేనేజర్ డి. లక్ష్మి నారాయణ, గ్రామ సర్పంచ్ భాను ప్రకాష్ గారు, వ్యవసాయ విస్తరణ అధికారి శరణ్య,ఎల్ డి సి ప్రతినిధి యు. ఉపేందర్ రెడ్డి , బేయర్ క్రాఫ్ సైన్స్ ఆఫీసర్ డి. నరసింహా రెడ్డి,రైతుబంధు మండల కో ఆర్డినేటర్ సుధాకర్రెడ్డి, ఎమ్ పి టి సి మహేందర్ రెడ్డి, గ్రామ కో ఆర్డినేటర్ అశోక్ మరియు రైతులు సి. అంజిరెడ్డి, సుధాకరరెడ్డి, బి. పర్వతాలు, ఎమ్. మల్లారెడ్డి, పాల్గొన్నారు.

వర్కర్‌నసకు మోటార్ సైకిల్స్ ఇవ్వాలి



నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

'రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోటార్ సైకిల్స్‌ను వెంటనే ఇవ్వాలి. పెండింగ్ క్లెయిమ్స్ వెంటనే పరిష్కారం చేయాలి. లేబర్ ఇన్సూరెన్స్ కార్డులకు దరఖాస్తు చేసుకోవడానికి తంబుతో పాటు కంటి చూపు ద్వారా నమోదు చేయాలి' అని కోరుతూ ఈనెల 5న కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చొప్పరి రవికుమార్ కోరారు. శనివారం బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాములు అధ్యక్షతన సిద్దిపేట కార్యాలయంలో జరిగిన సమావేశంలో రవికుమార్ మాట్లాడుతూ 'రాష్ట్ర ప్రభుత్వం 2022 అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలో భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్ ఇస్తామని ప్రకటించారు. కార్మిక శాఖ మంత్రి గారు మేడే సందర్భంగా భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిల్స్ ఇస్తామని చెప్పారు. సంవత్సరం దాటిన నేటికీ మోటార్ సైకిల్ సంబంధించిన రూల్స్ రూపొందించలేదు. మోటార్ సైకిల్ వస్తుందని ఆశించిన కార్మికులకు నిరాశే మిగిలింది. వెంటనే విధి విధానాలు రూపొందించి వెల్ఫేర్ బోర్డులో కార్డు ఉన్న కార్మికులందరికీ మోటార్ సైకిల్స్. మహిళా కార్మికులకు స్కూటీస్ అందించాలి. ప్రమాదమరణాలు, సహజ మరణాలు, పెండ్లి కానుక, ప్రసూతి సహాయం తదితర అనేక నష్టపరహారాలు పెండింగ్లో ఉన్నాయి. నష్టపరిహారాలకు నిధులు అందించి కార్మికుల్ని ఆదుకోవాలి. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన తంబు సిస్టం వలన పనిచేసే కార్మికుల వేలు ముద్రలు పడలేదని మీ సేవలు చుట్టూ, ఆఫీసుల చుట్టూ తిప్పుతున్నారు' అని తెలిపారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మామిడాల కనకయ్య, నాయకులు రాములు,నరేష్, చంద్రం, యాదవ్వ, లక్ష్మి, సరిత నర్సవ్వ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి



- సిద్దిపేట జిల్లా డిఐఈవో సూర్య ప్రకాష్

నవతెలంగాణ-మద్దూరు

విద్యార్థులు క్రీడల్లో రాణించాలని సిద్దిపేట జిల్లా డిఐఈఓ సూర్యప్రకాష్ అన్నారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాలలో అండర్ 19 జిల్లా స్థాయి హ్యాండ్ బాల్ పోటీలను సిద్దిపేట జిల్లా అండర్ 19 ఆర్గనైజింగ్ కార్యదర్శి మంతెన సమ్మయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హ్యాండ్‌బాల్ క్రీడలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీడల ద్వారా విద్యార్థులకు ఆత్మవిశ్వాసం మానసిక ఉల్లాసం శారీరకంగా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మంచి భవిష్యత్తు ఉంటుందని ఆయన అన్నారు.విద్యపరంగా హ్యాండ్ బాల్ క్రీడా పరంగా ఈ ప్రాంతానికి ఎంతో చరిత్ర ఉందని ఆయన తెలిపారు మద్దూరు మండలం నుండి రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయి వరకు హ్యాండ్ బాల్ ప్లేయర్స్ ఉండడం అభినందనీయమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనంతరెడ్డి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మంగరాజు, సర్వేశ్వర్ రెడ్డి,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకన్న, సిద్దిపేట జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ దామెర మల్లేశం, ఎస్ఎంసి చైర్మన్ పుప్పాల బాలస్వామి, పిడి దామెర ప్రేమ్ కుమార్,ఇంతియాజ్,బాలరాజు,అశోక్ ,రాజశేఖర్, మౌనిక, ఉపాధ్యాయులు, హ్యాండ్ బాల్ నేషనల్ ప్లేయర్స్, తదితరులు పాల్గొన్నారు.

జనగామ అభ్యర్థిగా బీసీకి అవకాశం కల్పించాలి

- బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్



నవతెలంగాణ-చేర్యాల

జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా బీసీ అయిన తనకు అవకాశం కల్పించాలని బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి బూరుగు సురేష్ గౌడ్ అన్నారు. జనగామ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశం కల్పించాలని కోరుతూ శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి హైదరాబాద్ లోని ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. బీసీ(గౌడ)సామాజిక వర్గానికి చెందిన తనకు సీటు కేటాయించాలని,గత 25 సంవత్సరాల నుండి వివిధ హోదా లలో పార్టీ,ప్రజా సంఘాలలో ఉంటూ ఎంతో సేవ చేశానని తెలిపారు.ప్రస్తుతం బీజేపీ సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతూ జనగామ నియోజకవర్గానికి సంబంధించి సిద్దిపేట జిల్లాలో ఉన్న చేర్యాల పట్టణం తోపాటు చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూలిమిట్ట మండలాల్లో పార్టీ బలోపేతానికి, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే చేసిన భూకబ్జాలను బయట పెట్టినందుకు ఎన్నోసార్లు జైలుకు వెళ్లడం జరిగిందని తెలిపారు. అహర్నిశలు పార్టీ అభివృద్ధి కోసం పనిచేసే తన కు అవకాశం కల్పిం చాలని కోరినట్లు తెలిపారు. కిషన్ రెడ్డి స్పందించి అవకాశం కల్పిస్తామని, నియోజకవర్గంలో పని చేసుకోవాలని, పార్టీ పనిలో నిమగ్నమై ఉంటూ ప్రజలకు అందుబాటు లో ఉండాలని తెలిపినట్లు సురేష్ గౌడ్ పేర్కొన్నారు.

మల్లన్న ఆలయ నిత్యాన్నదాన సత్రానికి లక్ష విరాళం



నవతెలంగాణ కొమురవెల్లి

కొమురవెల్లి మల్లన్న ఆలయ నిత్య అన్నదాన సత్రానికి పెద్దపల్లి జిల్లాకు చెందిన చింటి రెడ్డి రేణుకాదేవి రాజ్ కుమార్ రెడ్డి దంపతులు ఒక్క లక్ష 116 రూపాయల చెక్కును విరాళంగా శనివారం ఆలయ చైర్మన్ గిస బిక్షపతి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు అన్నదాన పథకంలో మహారాజ పోషకులుగా వారిని రికార్డులలో నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్, అర్చకులు తదితరులు ఉన్నారు

4న పెన్షన్ల పెంపు ప్రొసీడింగ్స్ అందజేత

నవతెలంగాణ-జిన్నారం

దివ్యాంగులకు పెన్షన్ల పెంపు ప్రొసీడింగ్స్‌ను పటాన్చెరు నియోజకవర్గ ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి రేపు(సోమవారం) అందజేస్తారని జిన్నారం ఎంపీడీవో రాములు తెలిపారు. మండలానికి సంబంధించిన 300 పైచిలుకు పెన్షన్‌దారులు పటాన్చెరులో కార్యక్రమానికి హాజరై పెన్షన్ ప్రొసీడింగ్స్‌ను అందుకోవాలని సూచించారు. గతంలో రూ.3,016 ఉన్న పెన్షన్‌ను రూ.4,016కు ప్రభుత్వం పెంచిందన్నారు.

తప్పుల తడకగా ఓటరు జాబితా



నవతెలంగాణ-సంగారెడ్డి

ఇటీవల ప్రవేశపెట్టిన ఓటర్ జాబితా తప్పుల తడకగా ఉన్నదని, సరైన ఓటర్ జాబితా కోసం అధికారుల పరిశీలన మరింత పెరగాలని కులబ్‌గూర్ గ్రామ వార్డు సభ్యులు పి.కృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామానికీ చెందిన ఓటర్ లిస్ట్‌ను పరిశీలించగా.. ఒక వ్యక్తికి రెండు చోట్లా ఓట్లు వచ్చాయన్నారు. కాబట్టి క్షేత్రస్థాయిలో అధికారుల పరిశీలన పెరగాలని కోరారు. ఓటరు జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా ఒకే కుటుంబంలో సభ్యులందరూ ఒకే పోలింగ్ కేంద్ర ంలో ఓట్లకు నమోదు చేసే విధంగా సవరణలు చేయాలని ఎన్నికల కమిషన్ నిర్దేశించిందన్నారు. అయినప్పటికీ క్షేత్ర స్థాయిలో ఓటరు జాబితా రూపుదిద్దుకోవడం లేదన్నారు. సదరు ఓటరు మరణించి 5 ఏండ్లు గడిచినా.. వారి పేర్లను తొలగించ కపోవడం శోచనీయమన్నారు. తాజాగా, ఎన్నికల కమిషన్ విడు దల చేసిన ఓటరు జాబితా ముసాయిదాలో మృతుల పేర్లు తొలగింపునకు నోచుకోలేదని పరిశీలన చేసి ఫైనల్ జాబితాను విడుదల చేయాలని కోరారు.



ప్రతీ ఇంటి నుంచి మట్టి సేకరణ

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన 'మేరీ మిట్టీ.. మేరీదేశ్' కార్యక్రమంలో భాగంగా శనివారం సంగారెడ్డి పట్టణంలోని న్యూ బస్టాండ్ వద్ద ఉన్న శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవాలయంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు ప్రసాది రవిశంకర్ ఆధ్వర్యంలో 'నా దేశం నా మట్టి' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ.. స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా ఢిల్లీలో అమరవీరుల స్మారక స్తూపం నిర్మాణం కోసం ప్రతీ ఇంటి నుంచి మట్టిని సేకరిస్తు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ అరుణ, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు యశ్వంత్, పట్టణ కౌన్సి లర్ జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ , పట్టణ మహిళా మోర్చా అధ్యక్షు రాలు ఈశ్వరి రెడ్డి, స్వర్ణలత ,పోలీస్ శేఖర్, బుచ్చప్ప, శ్రీకాంత్, వినోద్, సాయి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయ



నవతెలంగాణ-మిరుదొడ్డి

దుబ్బాకలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు మద్దెల రాజేశం అన్నారు. శనివారం మిరు దొడ్డి మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి చెరుకు ముత్యం రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భూమాగౌడ్, కనకరెడ్డి, మాసపురం బిక్షపతి, విట్టల్ పాల్గొన్నారు.

అర్హులందరికీ డబల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలి..

నవతెలంగాణ-అమీన్‌పూర్

మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామంలోని పట్టాలు ఉన్న వారికి పొజిషన్ చూపాలని, అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం 381 సర్వే నంబర్ ప్లాట్స్ వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని ఆ భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు ఇవ్వాలన్నారు. సుల్తాన్పూర్ గ్రామంలో 381 సర్వే నెంబర్లు గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాల ఆధారంగా వారికి హద్దులు చూపి ఇంటి నిర్మాణానికి ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై ప్రభుత్వ ఉన్నత అధికారులకు ప్రజాప్రతినిలకు అనేక సందర్భాల్లో విన్నవించడం జరిగిందని ఆ స్థలంలోనే పట్టాదారులు గుడిసెలు వేసుకున్నారన్నారు. పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం వెంటనే స్పందించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో పట్టా దారులు యాదయ్య, ఆంజనేయులు, సాంబయ్య, రామనీల, అశోక్, పాండు, ప్రబు, రాజు, బాలమని తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ



నవతెలంగాణ-తొగుట

సిద్దిపేట పోలీసు కన్వెన్షన్ హాల్‌లో తొగుట మండలంలోని జప్తిలింగారెడ్డి పల్లికి గ్రామానికి చెందిన గాడిపల్లి బాలమణి-నర్సింహారెడ్డి కుమారుడు సత్యనారాయణ రెడ్డి - సింధు వివాహం శనివారం జరిగింది. ఈ వివాహానికి ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డా వంటేరు యాదవరెడ్డి, జడ్పీ చైర్మన్ వేలేటి రోజా రాధాకృష్ణ శర్మ,మాజీ ఎమ్మెల్సీ ఫారూక్ హుస్సేన్, హాజరై వధూ వరులను ఆశీర్వదించారు.హాజరైన వారిలో సూడా చైర్మన్ మారెడ్డి రవీందర్ రెడ్డి, సిద్ది పేట ఏసీపీ లు కే సురేందర్ రెడ్డి, దేవారెడ్డిలు, టిపిటీఎఫ్ నయకులు తిరుపతి రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి, యాదవ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీహరి యాదవ్,ఐలయ్య యాదవ్,వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి,మాజీ మండల పార్టీ అధ్యక్షులు చిలువేరి రాంరెడ్డి,చిలువేరి మల్లారెడ్డి, ఎంపీటీసీ, సర్పంచ్ లు వేల్పుల స్వామి,పాగాల కొండల్ రెడ్డి,మాజీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, నాయకు లు ఎం. చంద్రారెడ్డి,గోపాల్ రెడ్డి, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-జహీరాబాద్

మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ సేవలు మరువలేనివని టీపీసీసీ ఉపాధ్యక్షులు ఎండి ముల్తాని అన్నారు. శనివారం డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘన నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముల్తాని మాట్లాడుతూ.. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉన్నప్పుడు ఏకకాలంలో రైతులకు రెండు లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ దే అన్నారు. ఆరోగ్య శ్రీ, ఇందిరమ్మ ఇల్లు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ తెచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో కోహిర్ జెడ్పీటీసీ రాందాస్, మైనార్టీ టౌన్ అధ్యక్షులు జావీద్, కాంగ్రెస్ నాయకులు నయీమ్, నస్రుల్లాఖాన్, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, వాజద్ అలీ, సుభాష్ రెడ్డి, బస్వారాజ్ పాటిల్, మస్తాన్ అలీ, రఫీయోదిన్, శాంతకుమార్ మాజీ ఎంపీటీసీ తదితరులు పాల్గొన్నారు.

15వేల మందిలో కేవలం 5వేల మందినే గుర్తించడం సరికాదు



నవతెలంగాణ-పుల్కల్

జిల్లాలో పదిహేను వేల మంది గ్రామ సేవకులు ఉండగా.. వారిలో కేవలం ఐదువేల మందిని గుర్తించి ఇతర శాఖలకు బదిలీలు చేస్తుండడం సరికాదని ఎన్ఎంయూఐ నాయకులు అన్నారు. ఈ మేరకు పుల్కల్ మండల పరిధిలోని బస్వాపూర్‌లో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. గతంలో రెండు నెలల పాటు నిరాహార దీక్షలు చేపడితే ప్రభుత్వం దిగొచ్చి.. వీఆర్ఏల సమ్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. అయితే సమస్య లను పరిష్కరించాల్సింది పోయి వారి ఉద్యోగాలకే ఎసరు పెట్టిందని దుయ్యబట్టారు. 15వేల మంది ఉండగా.. వారిలో కేవలం 5వేల మందిని మాత్రమే గుర్తించడం ఏంటని ప్రశ్నించారు. ప్రతీ ఒక్కరినీ ఆదుకోవాలన్నారు. లేనియెడల తొలగించిన వీఆర్ఏలు అంతా ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఘనంగా పవన్ కల్యాణ్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-సిద్దిపేట

జనసేన పార్టీ సిద్దిపేట నియోజకవర్గ కో ఆర్డినేటర్, పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి పవన్ ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లా కేంద్రంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన పార్టీ కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి స్థానిక వెంకటేశ్వర ఆలయంలో పూజలు నిర్వహించి, మహాత్మా గాంధీ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం, పూలమాలలు వేశారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అభయ జ్యోతి మానసిక దివ్యాంగుల కేంద్రంలో కేక్ కట్ చేసి, పండ్ల పంపిణి చేసి, మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రక్తదానం చేసి, పండ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణాగౌడ్, షాదుల్లా, బాలు, పెండెం హరీష్, నరేష్, పర్శరాములు, జగదీష్, పల్లె వెంకట్, శ్రీకాంత్, జగదీశ్, భరత్, భాస్కర్, శివ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్‌కు నివాళి



నవతెలంగాణ-దుబ్బాక

దివంగత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి, దివంగత మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం దుబ్బాక పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వైఎస్సార్, సీఎంఆర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో ముత్యంరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దుబ్బాక ఏరియా ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ నాయకులు అనంతుల శ్రీనివాస్, కొంగర రవి,ఏసురెడ్డి,శ్రీరామ్ నరేందర్, బాస మధు,ఆకుల భరత్,మంద శ్రీనివాస్,తొట్ల చంద్రం,ఇస్తారిగల్ల మల్లేశం, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పేదింటి పెండ్లికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

మండలంలోని దోమడుగు గ్రామానికి చెందిన కమ్మరి పద్మ, మల్లేష్ దంపతుల కుమార్తె వివాహానికి పులిగిల్ల ఫౌండేషన్ ఆర్థిక సాయాన్ని అందజేసి అండగా నిలిచింది. ఫౌండేషన్ చైర్మెన్, గడ్డపోతారం సర్పంచ్ ప్రకాష్ చారి రూ.12 వేల ఆర్థిక సాయాన్ని ఫౌండేషన్ సభ్యులు సత్యనారాయణ చారీ, శ్రీనివాస్ చారి ద్వారా కుమార్తె తల్లిదండ్రులకు అందజేశారు.



వైఎస్సార్, ముత్యంరెడ్డి వర్ధంతి

నవతెలంగాణ-దౌల్తాబాద్

వైఎస్ఆర్ ముత్యం రెడ్డి వర్ధంతి సందర్భంగా శనివారం మండల కేంద్రమైన దౌల్తాబాద్ లోని శివాజీ చౌరస్తాలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి, మాజీ మంత్రి చెరుకు ముత్యంరెడ్డి చిత్రపటాలకు పూలు వేసి శ్రద్ధాంజలి గటించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పడాల రాములు, తాజా మాజీ సర్పంచులు భద్రయ్య, ఆది వేణుగోపాల్, మాజీ ఎంపిటిసి మద్దెల స్వామి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు బండారు బాలయ్య, నాయకులు సందీప్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, బ్యాగరి రాజు, గొల్ల రమేష్, నర్సింహారెడ్డి, పోషణ అయిన శ్రీనివాస్, ఉమ్మడి కృష్ణారెడ్డి, కుమ్మరి శ్రీనివాస్, అలువాల స్వామి, మల్లారెడ్డి ,తోపాటు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-రాయపోల్

దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, దిగంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డిలకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది కాంగ్రెస్ పార్టీ రాయపోల్ మండల అధ్యక్షులు తప్పెట సుధాకర్ అన్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, 14 వ వర్ధంతి, దివంగత మంత్రి చెరుకు ముత్యంరెడ్డి 4 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు ఘన నివాళులర్పించి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు బాగన్న గారి రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇప్ప మల్లేశం, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు పట్నం యాదగిరి, యూత్ నాయకుడు దయాకర్, సోషల్ మీడియా మండల అధ్యక్షుడు రమేష్, మరియు సీనియర్ నాయకులు గొల్లపల్లి కనకయ్య, కృష్ణ, అనందం ,రాజేందర్ రెడ్డి,వెంకటరెడ్డి వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామఅధ్యక్షులు నాయకులు పాల్గొనడం జరిగింది.

నిజాంపేటలో ఎన్ఆర్ఈజీఎస్ సోషల్ ఆడిట్



నవ తెలంగాణ-నిజాంపేట

పంచాయతీ ఆవరణలో శనివారం మండలంలోని పలు గ్రామాలలో 2022-23 జరిగిన ఎన్ఆర్ఈజీఎస్ పనులపై డిఆర్డీఏ అడిషనల్ పిడి విరోజ సోషల్ ఆడిట్ నిర్వహించారు.ఈ మేరకు గ్రామాల్లో సోషల్ ఆడిట్ చేసిన సిబ్బంది చెక్ చేసిన పనుల వివరాలను ఆఫీసర్లకు చదివి వినిపించారు. ఈ సందర్భంగా విరోజ మాట్లాడుతూ మొత్తం పనులను పర్యవేక్షించి రికార్డులను తనిఖీ చేసి ఫీల్డ్‌కు వెళ్లారని తెలిపారు. నీళ్ల ఎక్కువ నిల్వ ఉన్న చోట మొక్కలు చనిపోయాయని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, సోషల్ ఆడిట్ సిబ్బంది చాలా బాగా పని చేశారని చెప్పారు. రూ.4 కోట్ల వరకు పనులు జరిగాయని ఆమె పేర్కొన్నారు. రూ.1500ల ఫైన్, రూ.10,600లను రికవరీ చేయాలని ఎపిఓ,టీఏ లకు,పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు,హెచ్ఆర్ రాజేందర్, క్యూసి రమాకాంత్, ప్రభాకర్, సంపత్, ఎంపిడిఓ రాజేందర్, ఎపిఓ శ్రీనివాస్, టిఎలు, విలేజ్ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన లారీని ఢీ కొట్టిన ఆటో, ఒకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నార్సింగి

మండలంలోని జాతీయ రహదారి 44పై ప్రమాదాల పరంపరకు కొనసాగింపుగా మరో ప్రమాదం చోటు చేసుకుంది. మండలంలోని వల్లూరు శివారులోని నర్సరీ వద్ద రాత్రి సమయంలో ఎలాంటి సూచికలు ఇండికేటర్ లైట్లు వేయకుండా నిలిపి ఉంచిన లారీ కనపడక పోవడంతో వెనుక వైపు నుంచి వచ్చిన ఆటో ఢీ కొట్టిన ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాద వివరాలను నార్సింగి పోలీస్ స్టేషన్ ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ విలేకరులకు వెల్లడించారు. పోలంపల్లి గ్రామానికి చెందిన జోగు మల్లేశం (33) పాల వ్యాపారం చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. తూప్రాన్ మండలం యావాపుర్ గ్రామం నుంచి రైతుల వద్ద పాలు సేకరించి నార్సింగి మండల కేంద్రంలోని హెరిటేజ్ డెయిరీకి సరఫరా చేస్తూ ఉంటాడు. ఆగస్ట్ 30 న తన ఆటో నెంబర్‌లో సాయత్రం 6గం లకు పోళంపల్లి నుంచి బయలుదేరి యావాపుర్‌లో రైతుల వద్ద పాలు సేకరించి నార్సింగికి బయలుదేరాడు. జాతీయ రహదారి 44 వల్లూరు శివారులోని నర్సరీ వద్ద హైదరాబాద్ నుంచి నిజామాబాద్ వైపు వెళ్ళే దారిలో రోడ్డుకు పక్కగా డ్రైవర్ మహమ్మద్ హుస్సేన్ లారీని ఎలాంటి సూచికలు, ఇండికేటర్ లైట్లు వేయకుండా నిలిపి ఉంచాడు. రాత్రి 9గం ప్రాంతంలో తన ఆటోలో వెళ్తున్న మల్లేశంకు ఇది గమనించకుండా నిలిపి ఉంచిన లారీ కనబడక వెనుక వైపు నుంచి ఢీ కొట్టాడు. ఈ దుర్ఘటనలో మల్లేశం కు తీవ్ర గాయాలయ్యాయి. ఆటో కూడా ధ్వంసం అయ్యింది. మల్లేశం కు వెంటనే అంబులెన్స్‌లో రామాయంపేట లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి చికిత్స కోసం తరలించి, క్షతగాత్రుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఆసుపత్రికి చేరుకున్న మల్లేశం కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నారాయణ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. క్షతగాత్రుడి అన్న జోగు స్వామి ఫిర్యాదు మేరకు ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో 10 కోట్ల లిఖిత మహా యజ్ఞం



నవతెలంగాణ -గజ్వేల్

శ్రావణ మాసం నెల రోజుల పాటు భక్తులు భగవంతుణ్ణి పూజిస్తారు. ఈ శ్రావణ మాసంలో 10కోట్ల లిఖిత మహా యజ్ఞానికి శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు శ్రీకారం చుట్టారు. ఈ లిఖిత మహా యజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొని రామ నామాలు లిఖించి సంస్థకు అందజేయాలన్నారు. రామకోటి పుస్తకాలు అద్దాల మందిరం వద్ద భక్తులకు ఉచితంగా పొందాలన్నారు.

నిరుపేదల ఆరోగ్య రక్షణకు ఉచిత వైద్య శిబిరాలు దోహదం



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామీణ ప్రాంతంలోని నిరుపేదలకు ఆరోగ్య భరోసా కల్పించడంతోపాటు వారి ఆరోగ్య రక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు ఎంతో దోహదపడతాయని సర్పంచ్ వెంకటేశ్వర్లు. ఉప సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్‌లు సూచించారు . శనివారం జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, సి.యం.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మనోహరబాద్ మండల పరిధిలోని జెడ్పి చైర్ పర్సన్ దత్తత గ్రామం గౌతోజిగూడెం గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ రేణు కూమార్, మాజీ ఎంపీటీసీ నర్సయ్య ముఖ్య అతిధులుగా విచ్చేసి ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. దాదాపుగా 100 మందికి పైగా ప్రజలకు ఉచితంగా బి.పి, షుగర్ పరీక్షలు నిర్వహించి , సి.ఎం.ఆర్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రియాజ్, డాక్టర్ హరి వైద్య పరీక్షలు నిర్వహించారు. వైద్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వెంకటేశ్వర్లు మాట్లడుతూ నిరుపేదల ఆరోగ్యానికి భరోసా ఇచ్చేలా ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయన్నారు. ఉప సర్పంచ్ రేణు కూమార్ మాట్లడుతూ జి.యం.ఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ , సి.యం.ఆర్ హాస్పిటల్ కలిసి సామాజిక సేవలలో భాగంగా ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడం పట్ల అభినందించారు. సి.యం.అర్ హాస్పిటల్ పి ఆర్ ఓ దుర్గాప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జి.యం.ఆర్ వరలక్ష్మి ఫౌండేషన్, సి.యం.అర్ హాస్పిటల్ అనుసంధానంతో ప్రతి నెల ఉచిత వైద్య శిబిరాలను



నిర్వహిస్తామని తెలిపారు. ఫౌండేషన్ ప్రతినిధి శ్రీనివాస్ మాట్లాడుతు దాదాపుగా 100 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెంటమ్మ, భవాని శ్రీనివాస్, పద్మ, ఆంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకటేష్, నాయకులు స్వామి, బాబు, మహేష్ సీ.యం.ఆర్ హాస్పిటల్ కోఆర్డినేటర్ రాజ్ నారాయణ, ఫౌండేషన్ ప్రోగ్రామ్ ఎక్జిక్యూటివ్ శ్రీనివాస్, వాలంటీర్ పోచలు మరియు ప్రజలు పాల్గొన్నారు.

ఫుట్బాల్ క్రీడలు ప్రారంభం

నవ తెలంగాణ -గజ్వేల్

సబ్ జూనియర్ నేషనల్ బాలికల ఫుట్బాల్ క్యాంప్ ప్రారంభ వేడుకలు రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి చేతుల మీదుగా గజ్వేల్ పట్టణంలో శనివారం ప్రారంభించారు. కోచ్ నాగరాజు అసిస్టెంట్ కోచ్ రామ్గారి నర్సింలు వ్యవహరించారు. రాష్ట్రవ్యాప్తంగా 40 మంది బాలికలు 12 రోజులుగా రోజులపాటు క్యాంపు పాల్గొని ఇందులో నుంచి 22 మంది బాలికలు ఇదే నెల 15వ తారీఖు నుండి కర్ణాటక రాష్ట్రంలోని బెల్గావిసిటీలో నేషనల్ టోర్నమెంట్లో పాల్గొంటారని గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ ప్రధాన కార్యదర్శి రామ్గారి గణేష్ తెలిపారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎఫ్ డి సి చైర్మన్ ప్రతాపరెడ్డి ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకొని రాబోయే రోజుల్లో నేషనల్ లో ఛాంపియన్గా తిరిగి రావాలని సూచనలు చేశారు. తెలంగాణ రాష్ట్ర ఫుట్బాల్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఇంటర్నేషనల్ ఫుట్బాల్ ప్లేయర్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ జిపి పాల్గుణ, తెలంగాణ ఫుట్‌బాల్ అసోసియేషన్ ట్రెజరర్ ఖమ్మం డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సెలుకస్,ఉమ్మడి మెదక్ జిల్లా జనరల్ సెక్రటరీ నాగరాజు,ఖమ్మం డిస్ట్రిక్ట్ ఫుట్బాల్ అసోసియేషన్



ప్రెసిడెంట్ సెక్రటరీ ఆదర్శ్ నల్గొండ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ సెక్రటరీ గిరిబాబు కొట్టాల యాదగిరి, హరీష్ రెడ్డి, గుంటుకు శ్రీను,ఆత్మ కమిటీ డైరెక్టర్ హనుమంత్ రెడ్డి,అహ్మద్ గజ్వేల్ ఫుట్బాల్ క్లబ్ అధ్యక్షులు ఈ. నగేష్ జనరల్ సెక్రెటరీ ఆర్.గణేష్ ట్రెజరర్ జి నరేష్, నర్సింలు క్లబ్ సభ్యులు రామ్ గారి నరసింహులు రామ్ శ్రీధర్, కృష్ణమూర్తి, చక్రపాణి,సుగుణాకర్ రెడ్డి, శ్రీకాంత్ ,వేణు,కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైయస్సార్‌కు ఘన నివాళి

నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారి పక్కన ఉన్న వైయస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ అధ్యక్షులు మోనగారి రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుకు శ్రీనివాస్ మాట్లాడుతూ వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్సార్ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించడం జరిగిందన్నారు. ప్రజా సంక్షేమ పాలన అందించిన దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్సార్ అన్నారు. వైస్సార్ పాలన మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో అధికారంలోకి వచ్చాక ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ కే సాధ్యమవుతుందన్నారు. వైఎస్సార్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఉంటారని వైఎస్సార్ ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందన్నారు. రాబోయే ఎన్నికల్లో గజ్వేల్ లో మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ జండా ఎగురవేయడం ఖాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్,ఉపాధ్యక్షులు ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ పట్టణ యువజన అధ్యక్షులుశేఖర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీకాంత్ రెడ్డి, వహీద్, తిరుపతి, జఖీర్, జహంగీర్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మర్కుక్ కానిస్టేబుల్స్ బదిలీ



నవతెలంగాణ-మర్కుక్

మర్కుక్ పోలీసుస్టేషన్‌లో కానిస్టేబుల్స్‌గా విధులు నిర్వహించిన వేణు రెడ్డి హుస్నాబాద్‌కు, బాలకృష్ణ తొగుటకు, సృజన్ కూకునూర్ పల్లికి బదిలీపై శనివారం వెళ్ళారు. ఈ సందర్భంగా యాదవ మహాసభ మర్కుక్ మండలాద్యక్షులు గడ్డం ప్రవీణ్ యాదవ్,బీఆర్ఎస్ నాయకులు సుర్వీ వెంకటేష్ గౌడ్, సాయిరెడ్డి, ర్యాకం స్వామిలు శాలువతో సన్మానించి, వీడుకోలు పలికారు.

ఇన్స్పైర్ మానక్ గడువు పెంపు

నవతెలంగాణ - సిద్దిపేట

ఇన్స్పైర్ మానక్‌లో పాల్గొనేందుకు సెప్టెంబర్ 30 వరకు గడువు పెంచినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాసరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ విషయాన్ని అన్ని యాజమాన్యాల పాఠశాలలు గుర్తించి, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జిల్లాలోని 6 నుండి 10వ తరగతి వరకు చదువుతున్న బాల, బాలికలలో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించడానికి ప్రతి సంవత్సరం ఇన్స్పైర్ మానక్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మే 1 నుండి ఆగస్టు 31 వరకు గడువు వుండగా ,ఇప్పుడు సెప్టెంబర్ 30 వరకు నామినేషన్స్ అప్లోడ్ చేసుకోవడానికి గడువు పెంచారని తెలిపారు. ఇప్పటివరకు జిల్లా నుండి 1657 నామినేషన్స్ నమోదై, రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపినందుకు ప్రధానోపాధ్యాయులకు, భౌతిక/ జీవ /గణిత/సాంఘీక శాస్త్ర ఉపాధ్యాయులకు, విద్యార్థిని విద్యార్థులకు ,జిల్లా సైన్స్ అధికారికి కల్లేపల్లి శ్రీనివాస్ అభినందనలు తెలిపారు.

మహిళా సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట

నవతెలంగాణ- గజ్వేల్

మహిళా సంక్షేమానికి ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దపీట వేస్తున్నారు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ రెండో వార్డ్ కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేశారని మూడోసారి కూడా గజ్వేల్ అసెంబ్లీ నుంచి పోటీ చేయడం గజ్వేల్ ప్రజల అదృష్టమన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని వచ్చే ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి పార్టీకి భారీ మెజార్టీ తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను మహిళల పేరిట అందజేస్తున్నట్లు ఆమె చెప్పారు. మున్సిపల్ పరిధిలోని రెండో వార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆమె చెప్పారు. సీసీ రోడ్లు మురికి కాలువలు నిర్మాణం చేపడుతున్న మన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి గజ్వేల్ మున్సిపల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆమె చెప్పారు. తొలి విడుదల మున్సిపల్ అభివృద్ధికి 23 కోట్లు సిసి రోడ్లు నిర్మాణాలు చేపడుతున్న మన్నారు.

మాంసం ఉత్పత్తిలో తెలంగాణ ముందంజ

నవ తెలంగాణ- గజ్వేల్

మాంసం ఉత్పత్తిలో గజ్వేల్ మార్కెట్ కమిటీ ముందు వరుసలో ఉన్నది మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. శనివారం గజ్వేల్ మండలం బూర్గుపల్లి గ్రామంలో సర్పంచ్ విజయ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గొల్ల కుర్మాలకు గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మూడు యూనిట్లు లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమనికి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న గొర్రెల పంపిణీ పథకం అద్భుతాలు సృష్టిస్తున్నదన్నారు. మండల కో ఆప్షన్, అబ్దుల్, మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు రాజు, ఉప సర్పంచ్ మల్లేశం, సెక్రటరీ నాగరాజు అధికారులు నాయకులు పాల్గొన్నారు.

గజ్వేల్ అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్న బీజేపీ నాయకులు

నవ తెలంగాణ -గజ్వేల్ : గజ్వేల్ జరిగిన అభివృద్ధిని చూసిన బీజేపీ నాయకులు ఓర్వలేకపోతున్నారని బీఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ బైరం శివకుమార్ అన్నారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజెపి పాలిత ప్రాంతాల్లో మత కలహాలు తప్ప ఇలాంటి అభివృద్ధి ఎక్కడైనా ఉందో దమ్ముంటే రాబోయే ఎలక్షన్లో బీజేపీ పార్టీ నాయకుడు ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో రెండు సీట్లు లేని బీజేపీ నాయకత్వం మాటలు మాట్లాడేటప్పుడు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలన్నారు. మతతత్వాన్ని ప్రజలను రెచ్చగొట్టే విధానాన్ని ప్రజలు రేపు రాబోయే ఎలక్షన్లో తగిన గుణపాఠం చెపుతానన్నారు. ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఎలాంటి తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలు సమానంగా చూస్తూ సమాన సంక్షేమ పథకాలు అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్నట్లు ఆయన చెప్పారు.బిఆర్ఎస్ నాయకులు కొడకండ్ల నర్సింలు, గాలంక శ్రీనివాస్,దుబ్బాక యాదగిరి, బండారి యాదగిరి, బండారు భాస్కర్, రాజు, బండారు మహేందర్ పాల్గొన్నారు.